

ప్రజా పోరాటాల సారథి... సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్టీ విస్తరణ...నిర్మాణం గురించి వివరించండీ..?

భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడిన తర్వాత పాత మెదక్ జిల్లాలో సీపీఐతోనే ఎక్కువ మంది నాయకులు వెళ్లారు. ఇద్దరు ముగ్గురు మాత్రమే సీపీఐ(ఎం)తో నడిచారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ జిల్లా కమిటీ పరిధిలో ఎంవీ బాస్కర్‌రావు నాయకత్వంలో బీహెచ్‌ఈఎల్, రామచంద్రాపురం ప్రాంతాల్లో బీహెచ్‌ఈఎల్, ఏపీ స్కూటర్ ఫ్యాక్టరీ కేంద్రంగా ఉద్యమాలు నడిపారు. ఆర్. సుధాబాస్కర్ సైతం ఈ ప్రాంత కార్మికోద్యమంలో కీలకపాత్ర పోషించారు. 1984లో ఓంకార్ విచ్చిన్నం తర్వాత విక్రంకుమార్ కూడా విచ్చిన్నం వెనకాలే వెళ్లారు. ఉన్న కొద్ది మంది నాయకులతోనే 1985 నుంచి 1995 వరకు హైదరాబాద్ జిల్లా కొనసాగారు. ట్రేడ్‌యూనియన్ రంగంలో విస్తరించేందుకు కేంద్రీకరించి పనిచేసిన నాయకత్వం పార్టీని విస్తరిస్తూ వచ్చారు. తొలిసారిగా 1995లో పటాన్‌చెరు తాలూకా కమిటీ పేరిట పార్టీ స్వతంత్ర్య కమిటీ ఏర్పడింది. ట్రేడ్‌యూనియన్‌లో పార్టీ నిర్మాణాన్ని విస్తరిస్తూ ఎదిగిన ఆ పార్టీ 1997లో సంగారెడ్డిలో సీపీఐ(ఎం) తొలి జిల్లా మహాసభలు జరుపుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అప్పటి 46 మండలాల్లోనూ పార్టీని విస్తరింప చేస్తూ శాఖల్ని ఏర్పాటు చేసుకుంది. గ్రామ, పట్టణ, మండల, జిల్లా కమిటీలతో పాటు ఆయా రంగాల్లో పార్టీ శ్రేణుల్ని తయారు చేసుకుంటూ వచ్చింది. ఎర్రజెండా అంటే సీపీఐ(ఎం)... సీపీఐ(ఎం) అంటే ఎర్రజెండా అన్నట్లుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో తన ప్రస్తానాన్ని కొనసాగిస్తుంది. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, వృత్తిదారులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు ఇలా సకల జనుల కష్టసుఖాలను తెల్సుకుంటూ సమస్య ఏదైనా స్పందించే స్థాయికి వచ్చింది. స్పందించడమే కాదు బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి ఫలితాలను కూడా సాధించి పెట్టిందనడంలో అతిశయోక్తిలేదు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా కేవల్ కిషన్ భవన్‌కు వెళ్లాలన్న బలమైన అభిప్రాయం సామాన్యుల్లోనే కాదు మధ్య తరగతి ప్రజల్లోనూ వినపడుతుంది.

- ఏరియా కమిటీ నుంచి...బలమైన పోరాట శక్తిగా ఎదిగాం
- 1995లో పటాన్‌చెరు ఏరియా కమిటీ ఏర్పాటు
- 1997లో మెదక్ జిల్లా తొలి మహాసభలు
- ట్రేడ్‌యూనియన్, విద్యార్థి ఉద్యమ విస్తరణతో ప్రజా పునాధి
- పాలక పార్టీ నాయకుల్ని ఓడించిన ఎర్రజెండా
- ఎర్రజెండా నీడన చారిత్రాత్మక వేతన ఒప్పందాలు
- రైతులు, గ్రామీణ పేదల కష్టనష్టాల్లోనూ ఉన్నాం
- ప్రజలకు ఏ కష్టమొచ్చినా మేముముంటున్నాం: చుక్క రాములు, ఆహ్వాన సంఘం చైర్మెన్

2లో...

ప్రజా సమస్యలపై పోరాటాలు

- భూ నిర్వాసితుల పక్షాన ఆందోళనలు
- పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సమరశీల ఉద్యమాలు
- సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణకు పాదయాత్ర
- మహాసభల స్ఫూర్తితో పోరాటాలు:గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజా పోరాటాల సారధి సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలు నడిపింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు కోసం కొట్లాడి సాధించడంలో ముందుంది. ఇళ్లులేని పేదలందరికీ స్థలాలు, ఇళ్లివ్వాలని జిల్లా వ్యాప్తంగా సరశీలంగా ఉద్యమాలు నడిపింది. పారిశ్రామికంగా విద్య, వైద్య, రియల్ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి వరకు మెట్రో రైల్‌ను విస్తరించాలని పాదయాత్రలు, నిమ్జ్, ఎన్‌హెచ్ హైవేలు, త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆందోళనలు చేసింది. జిల్లాలో ఇప్పటికే కొనసాగుతున్న సామాజిక వివక్ష, దాడులకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు చేసిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.సింగూరు జలాలు మెతుకు సీమ మెదక్ జిల్లా హక్కు అంటూ నినదిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన పాదయాత్ర ప్రభుత్వాన్నే కదిలించింది. సింగూరు జలాల్ని ఈ ప్రాంతానికి కాకుండా హైదరాబాద్‌కు తీసుకెళ్తున్న పాలకులు స్థానిక ప్రజలకు తాగు, సాగు నీటి అవసరాలకు ఇవ్వకుండా నిర్లక్షం చేస్తూ వచ్చారు. పాలకుల దశాబ్దాల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ సింగూరు జలాల్ని మెదక్, సంగారెడ్డి జిల్లా బీడు భూములకు సాగునీరు, గొంతెండుతున్న జనాలకు తాగునీటికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పాదయాత్ర చేసింది. ఊరూరు తిరిగి ప్రజల్ని చైతన్యం చేసింది. సీపీఐ(ఎం) పోరాటం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమవ్వడంతో పాలకుల్లో చలణం వచ్చింది. సింగూరు జిలాల్ని జిల్లా అవసరాలకు కేటాయింపులు చేశారు. అదే విధంగా నారాయణఖేడ్, జహీరాబాద్ కరువు ప్రాంతానికి సాగునీరు ఇవ్వాలని కూడా అనేక ఆందోళనలు చేశారు. సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర లిప్ట ఫథకాల్ని మంజూరు చేసి శంఖుస్థాపన చేశారు.

సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తుంది. ఇంటర్నేషనల్ స్కూల్స్, ఆరేడు మెడికల్ కళాశాలలు, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్ విస్తరిస్తున్నాయి. దీంతో సంగారెడ్డి చుట్టుపక్కల ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. విస్తరిస్తున్న అవసరాల మేరకు రవాణా సదుపాయాల్లేవు. రెండు జాతీయ రహదారుల్లో నిత్యం వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణం గడ్డుగా మారింది. ప్రత్యమ్నాయంగా రవాణా అవసరాల కోసం మెట్రో విస్తరణ జరగాలని సీపీఐ(ఎం) అనేక రూపాల్లో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లింది. అయినా పట్టించుకోకపోవడంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలిచ్చారు. జహీరాబాద్, పటాన్‌చెరు, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, హత్నూర, గడ్డపోతారం, ఖాజీపల్లి, బొల్లారం, చౌటకూర్, పుల్కల్ వంటి ప్రాంతాల్లోనే పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని అనేక పోరాటాలు నడిపారు. లక్షలాది మంది వలస కార్మికులకు కనీస సదుపాయాలు, వేతనాల కోసం ఉద్యమాలు చేశారు. నిమ్జ్ పేరిట 12 వేల ఎకరాల భూముల్ని రైతుల నుంచి సేకరించారు. పంట భూముల్ని అప్పనంగా ప్రభుత్వం తీసేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ నిర్వాసితుల పక్షాన సీపీఐ(ఎం) సమరశీలంగా పోరాడింది. జహీరాబాద్ ప్రాంతంలోని రైతుల్ని సమీకరించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని పోరాడి ఇప్పించడంలో సీపీఐ(ఎం) ముందుంది. ఇప్పటికీ నిర్వాసిత గ్రామాల్లో సీపీఐ(ఎం) జెండా వేలాది మంది పోరాటాల్లోకి వస్తున్న పరిస్థితి ఉంది.

కార్మిక సంక్షేమానికి ...ఎర్రజెండా పోరాటాలు

- చారిత్రాత్మక వేతన ఒప్పందాలు..కాంట్రాక్టు, వలస కార్మికుల సమస్యలపై ఉద్యమాలు
- ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు ఉద్యమాలు
- పేదల పక్షపాతి ఎర్రజెండా:బి. మల్లేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



"కార్మికుల సంక్షేమానికి ఎర్రజెండా నాయకత్వంలో సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేస్తోంది. పరిశ్రమల్లో కార్మికులకు చారిత్రాత్మక వేతన ఒప్పందాలు...మెరుగైన సదుపాయాల కల్పన కోసం ఉద్యమిస్తుంది. కాంట్రాక్టు, వలస కార్మికులకు కనీస వేతనాలివ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ(ఎం) సమరశీలంగా కొట్లాడింది. ప్రభుత్వ రంగ సంస్థల్ని పరిరక్షించాలని, కార్పొరేటీకరణకు స్వస్తి పలకాలని ఎర్రజెండా కార్మికులు, ఉద్యోగుల్ని సంఘటితం చేసింది. అనేక భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో అప్రతిహతంగా గుర్తింపు సంఘంగా విజయాల్ని సాధిస్తూ వస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం అన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.

సంగారెడ్డి జిల్లాలో ప్రధానమైన భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో ఎర్రజెండా నాయకత్వంలో యూనిట్లు ఏర్పడి విజయాలు సాధిస్తుంది. మహింద్రా, మహింద్రా ట్రాక్టర్ ప్లాంట్, శాండ్విక్, పిరామల్ ఫార్మా, తోషిబా, కిర్బీ, టీఐడీసీ, రాక్‌వుల్, పెట్‌పెన్నార్, బీరు పరిశ్రమలు, ఫెప్సీ, న్యూలాండ్ వంటి ఎన్నో భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో వరుసగా గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుస్తున్నాం. కంపెనీల్లోని కార్మికవర్గమంతా ఎర్రజెండా నీడన సంఘంగా ఏర్పడి సంఘటితమై విజయాలు సాధిస్తున్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల్ని సైతం ఓడించిన చరిత్ర ఎర్రజెండాకుంది. ఎర్రజెండా నాయకత్వంలో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడుతున్న ఫలితంగా చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాలు జరుగుతున్నాయి. మెరుగైన సదుపాయాల్ని సాధించుకున్నారు. జిల్లాలో 1710 భారీ, మధ్య తరహా పరిశ్రహలు, 3 వేలకు పైగా చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలున్నాయి. వీటిల్లో 1.80 లక్షల మంది కార్మికులు పనిచేస్తుండగా వీరిలో 1.20 లక్షల మంది వరకు వలస కార్మికులే ఉన్నారు. కాంట్రాక్టు పద్దతి వల్ల పర్మినెంట్ కార్మికుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ(ఎం) సమ్మె పోరాటం చేసింది. యూనియన్లకు అతీతంగా వేలాది మంది సమ్మెలో ఎర్రజెండా నాయకత్వంలో పాల్గొన్నారు. పాశమైలారం, ఖాజీపల్లి, బొంతపల్లి, గడ్డపోతారం వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో లక్షలాది మంది వలస కార్మికులున్నారు. వలస కార్మికుల చట్టమున్నా అమలు చేయట్లేదు. సరైన వేతనాలివ్వక, చనిపోయినా గాయాలపాలైనా పట్టించుకోని పరిస్థితుల్లో సీపీఐ(ఎం) వారి పక్షాన ఉద్యమించడం వల్ల యాజమాన్యాలు కొంత మేరకు వేతనాలు పెంచారు. అనేక పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల్లో వలస కార్మికులు చనిపోతే కనీసం శవాన్ని కూడా ఇవ్వకుండా మాయం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి దెబ్బతీశారు. బీడిఎల్, బీహెచ్‌ఈఎల్, ఆర్డినెన్స్ వంటి పరిశ్రమల ప్రయివేటీకరణకు పూనుకున్న ప్రతి సారీ సీపీఐ(ఎం) పోరాడి అడ్డుకుంది. ఆర్డినెన్స్ ప్యాక్టరీని కార్పొరేటీకరణ చేయడానికి వ్యతిరేకించింది. బీహెచ్‌ఈఎల్‌కు పెట్టుబడుల్ని ఉపసంహరించడం, బీడిఎల్‌కు ఆర్డర్లు ఇవ్వకుండా చేసి పనుల్లేకుండా కుట్రలు పన్నడం వంటి విషయాలపై ఎర్రజెండా కార్మికులు,ఉద్యోగుల్ని సమీకరించి పోరాటాలు నడిపింది. వర్గ పోరాటాలతో పాటు సామాజికాంశాలు, వివక్షకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కొట్లాడుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టింది. కరోనా కష్టకాలంలో వలస కార్మికులు చిక్కిపోయి ఆకలితో అలమటిస్తే ఎర్రజెండా తోటి కార్మికుల నుంచి ఒక కోటీ వరకు సంఘీబావ నిధి వసూలు చేసి ఆశ్రయం కల్పించింది. కార్మిక హక్కుల్ని హరిస్తూ తెచ్చిన 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కార్మికుల పక్షపాతిగా మిగిలింది.

నిర్వాసితులకు అండ ఎర్ర జెండా

- ఎర్రజెండా ఆధ్వర్యంలో ఐక్యమత్యంగా ఉద్యమించి విజయం సాధించాం
- భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు బి.రామచందర్
- నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పరిధిలోని నిమ్జ్ పరిధిలో నాటి బీఆర్ ఎస్ ప్రభుత్వం అతి తక్కువ డబ్బులిచ్చి రైతుల భూము లు తీసుకోని అన్యాయం చేసింది. అదే బాటలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నది. నాడు,నేడు ఎ ప్పుడైనా ఎర్రజెండా బాధితుల పక్షాన నిలిచి ఉద్యమిస్తున్నది.

భూ సేకరణ సమయంలో ఇక్కడ భూముల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే ఎకరానికి కేవలం రూ.15 లక్షలు చెల్లించడం దుర్మార్గం. బహిరంగ మార్కెట్ ధర ఎంత ఉంటే అంతకు 3 రేట్లు ఎక్కువ ఇవ్వాలి. ప్రభుత్వం చేస్తున్నది న్యాయమైతే భూమికి భూమి ఇవ్వాలి. ఎల్గొయి, ముంగి గ్రామంలో అసైన్డ్ భూమికి తక్కువ పరిహారం ఇస్తే ఎర్రజెండా పోరాడి మంచి పరిహారం సాధించింది. భూమి పై ఆధారపడి బతుకుతున్నా కూలీలందరికి పునరావాసం, రూ.10లక్షలు ఇవ్వాలి. పట్టా భూమితో సమానంగా పరిహారం సాధించిన చరిత్ర సీపీఐ(ఎం), వ్యవసా య కార్మిక సంఘానిది. 2013 చట్టాన్ని నీరుగార్చిన బీజేపీ ప్రభుత్వం.. రైతులు ఢిల్లీలో ఏడాది పోరాడినా కనీస మద్దతు ధర నిర్ణయించలేదు. భూమి కోల్పోయిన కుటుంబానికి 120



గజాల ఇండ్ల స్థలం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి. ఐదేళ్లలో ప్రాజె క్టు పూర్తి చేయకుంటే రైతులకు భూములు తిరిగి అప్పగించాలి. వ్యవసాయ కూలీలందరికీ పునరావాస ప్యాకేజీ రూ.10 లక్షలు ఇవ్వాలి. కాగా గత ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తున్నది. రైతాంగ భూములను అభివృద్ధి పేరుతో లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నది. అభివృద్ధి కోసం భూమ ులు ఇస్తున్న పేదలకి ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి. రైతు ఆధారంగా బతికే వ్యవసాయ కూలీలకు ప్యాకేజీ కింద హైకోర్టు డైరెక్షన్ మేరకు రూ.10 లక్షల ప్యాకేజీని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. చట్ట ప్రకారం ఐదేండ్లలో ప్రాజెక్టు కట్టకపోతే ప్రభుత్వం తీసుకున్న భూమి రైతులకు అప్పగించాలి. పట్టణాల్లో భూమి ధరను రెండు రెట్లు గ్రామీణ ప్రాంతాల్లో భూమి ధరను నాలుగు రెట్లు పెంచి పరిహారం ఇవ్వాలి. గ్రామసభల తీర్మానంలో 80 శాతం మంది ప్రజలు అంగీకరించ కుండానే భూములు తీసుకోవడం చట్ట వ్యతిరేకం. కేంద్ర ంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా రాష్ట్రాల వారీగా సవరణ చట్టాలను తీసుకురమ్మని డైరెక్షన్ ఇవ్వడం పార్లమెంటు చేసిన చట్టాలకు తూట్లు పొడవడమే. హక్కుల కోసం పోరాడుతున్న నిర్వాసితు లను కులం, మతం పేరుతో విడగొట్టాలని చూడడం ఆందోళనకరం. నిర్వాసితుల హక్కుల కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతాం.

ప్రజా పోరాటాల సారధి......

ట్రేడ్‌యూనియన్, విద్యార్థి ఉద్యమం విస్తరణ ఎలా జరిగింది...?

సీపీఐ(ఎం) హైదరాబాద్ జిల్లా కమిటీలో భాగంగా పటాన్‌చెరు ప్రాంతంలో ట్రేడ్ యూనియన్ కార్యక్రమాలు జరిగేవి. ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం తొలిసారిగి 1995లో పటాన్‌చెరు తాలూకా కమిటీని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి పార్టీ స్వతంత్ర కమిటిగా కొనసాగింది. చిన్న పాటి కమిటీగా ఏర్పడిన పటాన్‌చెరు పార్టీ కమిటీని నేరుగా హైదరాబాద్ నుంచి రాష్ట్ర కేంద్ర నాయకత్వం గైడ్ చేస్తూ వచ్చింది. ముఖ్యంగా ట్రేడ్ యూనియన్స్, విద్యార్థి ఉద్యమంపై కేంద్రీకరించి పని చేశారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో వందలాది కంపెనీలేర్పడ్డాయి. ప్రభుత్వ రంగంలోని బీహెచ్‌ఈఎల్, ఆర్డీనెన్స్ వంటి ప్రభుత్వ రంగంతో పాటే ప్రయివేట్ రంగంలో వందల సంఖ్యలో పరిశ్రమలు విస్తరించాయి. పెట్టుబడిదారులు కార్మికుల్ని శ్రమ దోపిడికి గురి చేస్తున్న పరిస్థితుల్ని అధ్యయనం చేసిన సీపీఐ(ఎం) పారిశ్రామిక ప్రాంతాల్లో ట్రేడ్‌యూనియన్ల ఏర్పాటుకు పూనుకుంది. కార్మికుల్ని సమీకరించడం, చైతన్య పర్చడం, హక్కులు, జీతభత్యాల కోసం పోరాడడం నేర్పింది. వందలాది కంపెనీల్లో సీపీఐ(ఎం) పోరాడి చేసిన చారిత్రాత్మక వేతన ఒప్పందాల ఫలితంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది కార్మిక కుటుంబాలు ఎర్రజెండాను ప్రాణంగా బావిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. మరో పక్క విద్యార్థి రంగంలో కేంద్రీకరించి పనిచేసింది. చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు అన్న నినాదాంతో విద్యార్థుల్లో రాజకీయ చైతన్యం నింపి వర్గ పోరాటాల వైపు నడపడంతో సీపీఐ(ఎం) నాయకత్వం సఫలీకృతమైంది. ఫలితంగా ఆ పార్టీని నడిపిస్తున్న కీలకమైన నాయకత్వమంతా కూడా విద్యార్థి ఉద్యమం నుంచి వాళ్లే కావడం విశేషం. "మెతుకు సీమ పోరుబాట" పేర ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా సుదీర్ఘ పాదయాత్ర చేసిన సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే సింగూరు జలాలు ఈ ప్రాంతానికి దక్కాయి. కాంట్రాక్టు లేబర్ సమస్యలపై మూడు సార్లు సమ్మెల్లో జరిగితే అప్పట్లో లక్ష మంది కార్మికులు పాల్గొనడం అదో గొప్ప పోరాటంగా చెప్పాలి.

కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కార్మికుల ఆధరణ ఎలా ఉంటుంది...?

ట్రైడ్ యూనియన్‌లో బలమైన శక్తిగా ఎదిగిన సీపీఐ(ఎం) పరిశ్రమల్లో జరిగే అనేక ఎన్నికల్లోనూ విజయభావుట ఎగరేస్తూ వస్తోంది. ముఖ్యమైన అనేక కంపెనీల్లో 30 ఏళ్ల నుంచి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న చుక్క రాములు అనేక కంపెనీల్లో కార్మికుల పక్షపాతిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తూ వస్తున్నారు. కార్మిక నాయకుడుగా పేరుగాంచిన అనాటి నాయిని నర్సింహ్మారెడ్డితో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి లాంటి ఉద్దండ అధికార పార్టీ నాయకులు సైతం ఎర్రజెండా ముద్దు బిడ్డల చేతిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇప్పటికీ అదే ఒరవడితో అనేక పరిశ్రమల్లో ఎర్రజెండా ఎగురుతునే ఉంది. పారిశ్రామిక ప్రాంతాల్లోనే కాకుండా ప్రజా పునాధిని పెంచుకున్న సీపీఐ(ఎం) సాధారణ ఎన్నికల్లోనూ పోటీ చేసింది. తొలిసారిగా 1999లో పటాన్‌చెరు నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా చుక్క రాములు పోటీ చేసి 14000 ఓట్లు పొందడం రాష్ట్రంలో అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆ తర్వాత 2004 ఎన్నికల్లోనూ అక్కడి నుంచే పోటీ చేసి మంచి ఓట్లు పొందారు. 2009లో మహాకూటమిలో భాగంగా పోటీ చేసిన సీపీఐ(ఎం) ఆ తర్వాత సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ లోనూ పోటీ చేసి జనం ఆధరణ పొందింది.

ప్రజా పోరాటాల గురించి వివరించండీ..?

ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా ప్రజా పునాధిని పెంచుకుంటూ వచ్చిన సీపీఐ(ఎం) కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత మూడు జిల్లాల్లోనూ వేర్వేరు కమిటీగా పనిచేస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా పార్టీ ఐదు నియోజకవర్గాల్లోనూ అనేక ప్రాంతాల్లో పార్టీని విస్తరింపజేసింది. పార్టీ నాయకత్వం, క్యాడర్, పూర్తి కాలం కార్యకర్తలతో బలమైన పార్టీగా ఎదుగుతోంది. నిమ్జ్ భూ నిర్వాసితుల పక్షాన సుదీర్ఘంగా పోరాడింది. న్యాయ పోరాటం చేసి బాధిత రైతులకు మెరుగైన పరిహారం ఇప్పించడంలో సీపీఐ(ఎం) పాత్ర ఆ ప్రాంత ప్రజలు మరవలేనిది. అదే విధంగా సామాజికంగా జరుగుతున్న వివతక్షకు వ్యతిరేకంగా దళితులపై జరిగిన దాడులపై స్పందించి బాధితుల పక్షాన పోరాడింది. భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పీడితుల వైపు నిలబడింది. గ్రామీణ, పట్టణ పేదలకు ఇళ్లు, ఇండ్ల స్థలాల కోసం కోట్లాడి కేసుల పాలైంది. అనేక ప్రాంతాల్లో పేదలకు స్థలాలు, ఇళ్లు ఇప్పించడంతో ఇప్పటికీ ఆ పేదలు ఎర్రజెండా పుణ్యమే అంటూ తలుచుకుంటున్నారు.

రాష్ట్ర మహాసభల ప్రాధాన్యత...తీసుకోబోయే కర్తవ్యాలు ఏమిటీ ..?

సరళీకృత ఆర్థిక విధానాలు-మతోన్మాదాన్ని తిప్పికొట్టేందుకు 'రాజకీయ-నిర్మాణ' దక్షత కల్గిన ప్రగతిశీల వామపక్ష పార్టీగా సీపీఐ(ఎం) ప్రజలకే సమస్య వచ్చినా మా జెండా అండగా ఉంటుంది. కార్మికులు, కర్షకులు, రైతులు, పీడిత ప్రజల పక్షాన మేం పోరాడుతున్నాం. పోరాడి ప్రజలకు అనేక హక్కులు సాధించగలిగాం. సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. పార్టీ రాష్ట్ర మహాసభలు చేసే నిర్ధేశాన్ని అందుకుని మరింత విస్తరించేందుకు పార్టీ కృషి చేస్తది. రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు వివిద ఆంశాలపై మహాసభల్లో చర్చిస్తాం. రాబోయే కాలంలో అనుసరించాల్సిన పోరాట కర్తవ్యాల్ని రూపొందిస్తాం. కార్మిక వర్గం ఆత్మీయ ఆథిధ్యంతో మహాసభలు విజయవంతం కానున్నాయి.

మహిళా సమస్యలపై పోరాటాలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



మహిళల సమస్యలపై సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత అన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆమె నవతెలంగాణ రిపోర్టర్‌తో మాట్లాడారు. సమాజంలో సగభాగం గా ఉన్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నాళ్లు గడిచినా ఇప్పటికీ మహిళలు, చిన్నారులు, వృద్ధులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళల రక్షణకు సంబంధించి అనేక చట్టాలున్నప్పటికీ వాటిని అమలు చేసే విషయంలో రాజ్యాంగ యంత్రంగా నిర్లక్షంగా వ్యహారిస్తుందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్య లేకపోవడం వల్ల నిర్లక్ష్యానికి గురవుతు న్నారన్నారు.ఏ ప్రోత్సహంలే కపోయినా మహిళలు ఎందరో ముందుడుగు సాది .స్తున్నారన్నారు. మహిళ లెదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) నిరకంగా పోరాడు తుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల కు సమాన పనికి సమాన వేతనం దక్కట్లేదన్నారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేష న్లు కల్పించాలని పోరాడు తున్న ఐద్వా ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నడిపామ న్నారు. సంగారెడ్డి ప్రాంతంలో మహిళలు, మహిళా కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో కేంద్రీకరించి పని చేస్తున్నామన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం పటాన్‌చెరు, అమీన్‌పూర్ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ఫండ్స్ క్యాంపెయిన్ చేశామన్నారు. నివాస ప్రాంతాల్లో స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నడిపామన్నారు. ఇళ్లులేని పేదలకు ఇళ్లు , ఇండ్ల స్థలాలివ్వాలని దశల వారిగా పోరాడి పేదలకు ఎర్రజెండా అండగా నిలుస్తోందన్నారు. సంగారెడ్డిలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటారన్నారు. మహాసభల జయప్రదం కోసం ప్రజలు పెద్ద ఎత్తున సహాకరించారన్నారు. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. రాబోయే కాలంలో మరింత కేంద్రీకరించి పనిచేసేలా పార్టీ కార్యక్రమాల్ని రూపొందిస్తుందని, వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

కార్మికులకు ఎర్రజెండా అండా

నవతెలంగాణ-చౌటకూర్



కార్మిక వర్గానికి 25 ఏళ్లుగా సీపీఐ(ఎం) ఎర్రజెండా అండగా నిలుస్తుందని ఆ పార్టీ నాయకులు బాగారెడ్డి అన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన నవతెలం గాణతో మాట్లాడారు. కార్మిక వర్గ పక్షపాతిగా సీపీఐ(ఎం) విధాన పరమైన నిర్ణయంతో పనిచేస్తుం దన్నారు. కార్మిక వర్గ నేతృత్వంలోనే విప్లవం సాధించబడుతు ందన్నారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్రంలో కార్మికుల కోసం నిజాయితీగా పోరాడుతున్న సీపీఐ(ఎం) పట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు ఆకర్షితులవుతున్నారన్నారు. సీఐటీయూ, సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా సీబీఎల్ పరిశ్రమలో 25 ఏళ్లుగా మెరుగైన వేతనాలు అందుతు న్నాయ న్నారు. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపు, ఇతర సదుపాయాల కోసం ఉద్యమాలు చేశామ న్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కాకుండా కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) పోరాడుతుం దన్నారు. సంగారెడ్డిలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర మహాసభలకు సీబీఎల్ పరిశ్రమ నుంచి పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు సహాకరించారన్నారు. ఇంటింటికీ తిరిగి విరాళాలు సేకరించడం, మహాసభలకు ఏర్పాట్లు చేయడంలో కార్మికులు కష్టపడ్డార న్నారు.

ఎస్ఎఫ్ఐ తరగతులకు వెళ్తే..

నక్సలైట్ అని ముద్రవేశారు



- ఎస్ఎఫ్ఐ ఇచ్చిన పరిజ్ఞానంతో నేడు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి స్థాయికి ఎదిగా..
- నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో మహిపాల్

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎస్ఎఫ్ఐ తరగతులకు వెళ్తే.. గ్రామంలో నాపై నక్సలైట్ ముద్రవేశారు. పాఠశాలలో, కళాశాలలో ఉన్న వివక్షతను ఎదిరించేందు కు మ ందుకు వస్తే.. కొంతమంది విద్యార్థులు, అధ్యాప కులు నన్న అదోరకంగా చూసేవారు. ఆ సమయంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కున చేర్చుకొని అన్ని విధాల పరిజ్ఞానాన్ని కల్పించించారు. దాంతో ప్రస్తు తం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి స్థాయికి ఎదిగాను.

2007లో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నా. దాంతో ప్రస్తుత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర సహకా రంతో నాడు పార్టీ సభ్యత్వం తీసుకున్నా. 2009లో ఇంటర్ విద్యను



అభ్యసిస్తూ ఎస్ఎఫ్ఐలో చేరా. 2009 నుంచి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని అధిష్టానం బాటలో కొనసాగుతూ వస్తున్నా. 2008లో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం వచ్చినప్పటికీ నమ్ము కున్న సిద్ధాంతాలను.. సమాజాన్ని మార్చేందుకు ఉద్యమ బాట పట్టిన. విద్యార్థి దశలో నాలుగు రోజుల పాటు ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులకు నిజామాబాద్‌కు వెళితే మా గ్రామంలోని ప్రజలందరూ మా ఇంటికి వచ్చి మీ కుమారుడు నక్సలైట్లలో కలిశారని కుటుంబ సభ్యలను నానారకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు ఇంట్లోకి నన్ను నిరాకరిస్తే.. సీపీఐ(ఎం) ఎర్రజెండా అండగా నిలిచింది. నాడు పార్టీ డివిజన్ కార్యదర్శిగా ఉన్న బి. రామచందర్ అన్ని విధాల నన్ను ఆదుకుని కుటుంబ సభ్యులుతో మాట్లాడారు. ఆనాటి నుంచి పార్టీ ఇచ్చిన ప్రతీ పిలుపులో పాల్గొని.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నా. ఆ క్రమంలోనే జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపు సాధన, దిగ్వాల్ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్‌కు భవనం ఏర్పాటు, ఎస్సీ బీ హాస్టళ్లను మెర్జ్ చేయకుండా, పరిశ్రమల్లో పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాల కల్పన, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు పెట్టుకునేందుకు అడ్డా లాంటి ఎన్నో విజయాలు సాధించాం.

లేబర్‌కోడ్స్‌అమలు చేస్తే.. కార్మికుల సత్తా చూపిస్తాం

కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిత్యం ఉద్యమిస్తున్నం. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు హరిస్తూ కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్న ది. దాంట్లో భాగంగానే కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. వాటిని 2025 ఏప్రిల్ నుంచిఅమలు చేస్తామంటుంది. కార్మికుల శక్తి ఐక్యతతో వాటిని ప్రతిఘటిస్తాం. మోడీ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో ధరలు పెంచడం తప్పా.. కార్మికులకు వేతనాలు పెంచలేదు. ఆదాని ఆస్తుల పెంచడం తప్పా.. ప్రజల కోసం, కార్మికుల కోసం ఏ రోజు ఆలోచించలేదు. పోరాటాలు చేస్తున్న కార్మికులు, ప్రజలు, రైతుల పైన ఉక్కుపాదం మోపు తున్న ప్రభుత్వం.. ఆదాని తప్పు చేస్తే ఎందుకు అరెస్టు చేయడం లేదు. రైతాంగానికి వ్యతిరేకంగా 3 నల్ల చట్టాలను తెస్తే రైతుల పోరాటంతో రద్దు చేస్తామని చెప్పి.. మళ్ళీ అమ లు కోసం ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల మరో రైతాంగ పోరాటం తప్పదు. యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వామపక్షాల సహకారంతో ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి పేదల కడుపు నింపడానికి ప్రయత్నిస్తే ఈ బీజేపీ ప్రభుత్వం ఉపాధిని తగ్గించి పేదల పొట్ట కొడుతున్నది. ఈ కూలీలకు 200 రోజుల పని దినం కల్పించి రోజు రూ.600 వేతనం ఇవ్వాలి. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి.. రైతులకు గిట్టుబాటు ఇవ్వాలి. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో కార్మిక ఉద్యమాల గురించి తీసుకోబోయే నిర్ణయాలపైనే అన్ని కార్మిక సంఘాల చూపులు ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు.

సాంఘీక బహిష్కరణతో ఎర్రజెండా వైపు అడుగులు

సీపీఐ(ఎం) అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ ప్రస్థానం



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా అందోల్ మండల పరిధిలోని కొడేకల్ గ్రామ ఆనాడు పెత్తందారుల ఆగడాలతో దళితవాడ సాంఘిక బహిష్కరణకు గురి అయింది. దళితవాడకు హనుమాన్ ఆలయం ముందు నుంచి దారి ఉంది. ఆలయం ముందు నుంచి దళితులు వెళ్లకూడదన్న పెత్తందా రుల హుకుంతో ఆ దారిన వెళ్లకుండా ముళ్ల కంచెల వేశారు. ఈ విషయం కేవీపీఎస్ సంఘానికి చేరడంతో నాయకు లంతా గ్రామానికి వెళ్లి దళితులకు అండగా నిలిచారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం ఆధ్వర్యంలో గ్రామంలో ప్రభుత్వ అధికారులు, పోలీసులు సమావేశాలు నిర్వహించి సమస్య పరిష్కరించారు. దళితు లకు, దళిత యువకులకు కేవీపీఎస్ అప్పట్లో అండగా నిలవడంతో దళిత యువకులు కులవివక్షత వ్యతిరేక సంఘం వైపు అడుగులు వేశారు. ఆ యువకులలో ఒకడైన డి. విద్యాసాగర్... ప్రస్తు తం అందోల్ సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శిగా బాధ్యతల్లో ఉన్నారు. 2013లో తన సొంత గ్రామంలో సాంఘిక బహిష్కరణకు గురైన ఆయన.. అంచలంచలుగా కెవిపిఎస్ సంఘంలో చురుకుగా పాల్గొన్నారు. అనతి కాలంలోనే కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో బీఎల్ఎఫ్ తరఫున పోటీచేసిన విజయలక్ష్మి ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2018లో సీపీఐ(ఎం) సభ్యులుగా సభ్యత్వం పొందారు. సంవత్సర కాలంలోనే 2019లో ఫుల్ టైం కార్యకర్తగా మారారు. 2021లో మధ్యంతర బాధ్యతలు భాగంగా అందోల్ ఏరియాకు కన్వీనర్ గా ఎన్నికయ్యారు. 2023 సంవత్సరంలో అందోల్ సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2025లో రెండో సారి కార్యదర్శిగా ఎన్నిక కాబడ్డారు. జిల్లా కమిటీ సభ్యులుగా కూడా ఉన్నారు. అందోలు నియోజకవర్గంలో పార్టీ, అనుబంధ సంఘాలతో ప్రజా ఉద్యమాలను నెలకొల్పుతున్నారు.















కార్మికుడి నుంచి ప్రజా ఉద్యమాల్లోకి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



కాయకష్టం చేసినా కనీస జీతమివ్వని దుర్భర పరిస్థితి. కష్టమెంత చేసినా దినసరి వేతనం రూ.38 మాత్రమే. అలాంటి కార్మికుల పక్షాన ఎర్రజెండా నిలబడి వేతనాల పెంపు, భోజన వసతి, ఇతర సదుపాయాల కోసం కొట్లాడిన సందర్భంలో తానూ ఒక కార్మికుడిగా ఉన్నాడు. రూ.5 వేతనం పెరగాలంటే పోరాడక తప్పదని గ్రహించి ఉద్యమాల్లోకి వచ్చిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు రాష్ట్ర మహాసభల సందర్భంగా నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.

సదాశివపేట ప్రాంతంలోని ఎంఆర్ఎఫ్ (మద్రాస్ రబ్బర్ ప్యాక్టరీ)లో దినసరి కూలి పద్దతిలో కార్మికుడుగా చేరాడు. రోజంతా పనిచేసినా సరిపడ వేతనమివ్వని, కనీస సదుపాయాల్లేని రోజులవి. అలాంటి సందర్భంలో సీపీఐ(ఎం) అనుబంధంగా సీఐటీయూ కార్మికుల పక్షాన నిలబడింది. వారం పేమెంట్ పద్దతిలో రోజుకు రూ.38 కూలి ఇస్తున్న కంపెనీ యాజమాన్యం కార్మికుల్ని శ్రమ దోపిడికి గురి చేస్తుందని ఎర్రజెండా పోరాడింది. ఆ సందర్భంలోనే నర్సిములు పోరాటాల్లో యాక్టీవ్‌గా పాల్గొన్నారు. ఆ తర్వాత పోరాటాల ప్రభావంతో సీపీఐఎంలో 2006 నుంచి పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తూ వస్తున్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా చేసిన ఫలితంగా కంపెనీ కార్మికులకు రూ.5 వేతనం పెరిందన్నారు. దశల వారిగా నడుస్తున్న పోరాటాల వల్లనే కార్మికులకు వేతనాలు పెరుగుతూ వచ్చాయన్నారు. కార్మికుడి పోరాటాల్లో యాక్టీవ్ అయ్యాక పార్టీ రైతు సంఘం బాధ్యతల్లో పనిచేయాని సూచించిందన్నారు. ఆ తర్వాత వ్వయసాయ కార్మిక సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా సంగారెడ్డి ఏర్పడిన తర్వాత జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదాశివపేట మండలంలోని తంగడపల్లిలో 100 మంది, వెంటాపురంలో 2 ఎకరాల భూముల్ని పేదలకు పంచాలని, కొండాపూర్ మండలంలోని మునిదేవుని పల్లి లో 300 ఎకరాల్ని పేదలకు పంపిణీ చేయాలని మిలిటెంట్ పోరాటాలు నడిపామన్నారు. కంది మండలంలో ఇళ్ల స్థలాలు, కూలీ రేట్ల పెంపు, భూమి సమస్యలపైన కూడా అనేక ఆందోళనలు జరిగాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు వేతనం రూ.600 చెల్లించాలని, ఇతర సదుపాయాలు కల్పించాలని జిల్లా వ్యాప్తంగా పోరాటాలు జరిగాయన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖర్ని ఎండగడుతూ అనేక ఉద్యమాలు చేపట్టామన్నారు. ధర్నాలు, కలెక్టరేట్ల ముట్టడి, సదస్సులు, ఫీల్డ్ విజిట్ వంటి ఆందోళన ఫలితంగానే ఈజీఎస్ కూలీలకు కొంత మేరకు వేతనాలు పెరిగాయన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహసభల్లో వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే కాలంలో గ్రామీణ పేదలకు ఉపాధి, ఇళ్లు ఇతర సంక్షేమ పథకాల కోసం పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సిద్దిపేట అంటేనే పోరాటాల గడ్డ

నవతెలంగాణ-చేర్యాల



సిద్దిపేట జిల్లా అంటేనే ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లాలో ఉన్న బైరాన్‌పల్లి ప్రధాన భూమిక పోషించిందన్నారు. నైజాం, దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బైరాంపల్లిలో ఒకేరోజు 116 మంది అమరులైయ్యారని, అమరవీరుల పోరాట స్పూర్తితో సీపీఐ(ఎం) ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోయేటటువంటి ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. బైరాన్ పల్లి అమరవీరుల పోరాట సంస్మరణ సభను ప్రతి సంవత్సరం పార్టీ భారీ బహిరంగ సభతోటి వారి పోరాట స్పూర్తిని పునికిపుచ్చుకొని పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని ఆకునూరు, మాసిరెడ్డిపల్లి, సిద్దిపేట ప్రాంతంలోని దుబ్బాక, గజ్వేల్‌లోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల పాత్రను మరింత చరిత్రను ముందుకు తీసుకు వెళ్ళేవిదంగా పార్టీ పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులో బీజేపీ ఒక ప్రమాదకరమైనటువంటి ధోరణి ఇవాళ దేశంలో ప్రవేశపెడుతున్న మతోన్మాదం, మనువాద సిద్ధాంతంతో చరిత్రను వెనుకకు నెట్టే ప్రయత్నం చేస్తుందని, పోరాట రూపురేఖలను, స్వతంత్ర పోరాటాన్ని, తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఈ దేశాల కోసం ప్రాణాలు అర్పించిన అనేకమంది త్యాగ పురుషుల చరిత్రను తప్పుగా చూపెడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసే దిశగా దాని స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని తీసుకొచ్చే విదంగా బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. సిద్దిపేట జిల్లాలో బీజేపీకి వ్యతిరేకంగా, బిజెపి చేస్తున్నటువంటి కుట్రలకు వ్యతిరేకంగా తమ పార్టీ పనిచేసిందని, భవిష్యత్తులో అదే విధంగా పని చేస్తామన్నారు. గతంలో పరిపాలించినటువంటి బీఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో సిద్దిపేట జిల్లాను భ్రష్టు పట్టించిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను పక్కకు పెట్టి తన ఇష్టం వచ్చినట్లుగా పరిపాలిస్తున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ఆధారంగా పనిచేయకుండా ఇష్టా రీతిగా పనిచేస్తున్నారని, నిన్న మొన్న జరిగినటువంటి గ్రామసభలలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొందని అన్నారు.

నిర్బంధాల్ని ఎదుర్కొని ప్రజా ఉద్యమాల్లో



ఎన్నో నిర్బందాలు... అక్రమ కేసులు. జైలు జీవితం. కఠినమైన పరీక్షల్ని ఎదుర్కొని ప్రజా పోరాటాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. విద్యార్థి దశలోనే ప్రగతిశీల భావాల వైపు మొగ్గు చూపాడు. అనంతికాలంలోనే వామపక్ష విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐలో చేరి యాక్టీవ్ కార్యకర్తగా నాయకుడుగా పనిచేసి పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా కొనసాగుతున్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.యాదగిరి రాష్ట్ర మహాసభల సందర్భంగా నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడాడు.

2007 సంవత్సరంలో డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే తారా డిగ్రీ కళాశాలలో బలమైన సంఘంగా ఉన్న ఎస్ఎఫ్ఐలో చేరానని యాదగిరి పేర్కొన్నారు. 2007లో సంగారెడ్డి ప్రాంతంలో బలమైన భూ పోరాటాలు నడిచాయని, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నానన్నారు. ఆ సందర్భంగా కేసుల పాలై 15 రోజుల పాటు జైలు జీవితాన్ని గడిపినట్లు గుర్తు చేశారు. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా ఎన్నికయ్యాననన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకుంటున్న సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై 46 రోజుల పాటు సైకిల్‌యాత్రలు నిర్వహించామని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్స్,ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కలెక్టరేట్‌ను ముట్టడించామన్నారు. ఆ పోరాటంలోనూ పోసులు అక్రమ కేసులు నమోదు చేసినందున మళ్లీ 15 రోజులు జైలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నానన్నారు. 2014 నుంచి పూర్తి కాలం కార్యకర్తగా వచ్చాక సంగారెడ్డిలో ఇళ్ల స్థలాల పోరాటం, డంపింగ్‌యార్డ్ ఉద్యమం చేశామన్నారు. తర్వాత డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమాల్ని సంగారెడ్డి జిల్లాలో మిలిటెంట్‌గా నిర్వహించామన్నారు. డీఎస్సీ నియామకాలు, స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాల కోసం పోరాడామన్నారు. మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, క్రీడాపోటీల వంటి బహుముఖ కార్యక్రమాలు చేపట్టామన్నారు. సంగారెడ్డి ఏరియా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాక మున్సిపాలిటీ, అంగన్వాడీ, ఆశాలు, ఆసుపత్రుల్లోని కార్మికుల సమస్యలపై పోరాటాలు, ఆందోళనలు చేస్తున్నామన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని నిరంతర ఉద్యమాన్ని చేస్తున్నామన్నారు. పోలీసులు నిర్బందం ప్రయోగించినా పేదల పక్షాన ఎర్రజెండా నిలబడడంతో పట్టణ పేదల్లో ఆధరణ లభిస్తుందన్నారు. రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం పార్టీ శ్రేణులు యాక్టీవ్‌గా పనిచేశారన్నారు. రాబోయే కాలంలో మహాసభ ఇచ్చే పిలుపుల్ని ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.

















రాష్ట్ర నాలుగో మహా సభల జయప్రదానికై

సీపీఐ(ఎం) నిర్వహణ కార్యక్రమాల దృష్యామాలిక













ఒడిదుడుగులను ఎదుర్కొంటూ..

సీపీఐ(ఎం) ఉద్యమ బాటలో పయనం

• సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి బి.నర్సమ్మ

ఎన్నో ఒడిదుగుల ను ఎదుర్కొంటూ ఉద్యమాలలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి నేడు సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కడారి నర్సమ్మ నవతెలంగాణ విలేఖరి ఇంటర్వ్యూలో వెల్లడించిన వివరాలు...

నర్సాపూర్ మండలం ,పెద్దచింతకుంట గ్రామంలో నిరుపేద కూలి కుటుంబమైనా కదారి బాషయ్య, యాదమ్మ దంపతులకు నర్సమ్మ, నాగరాజు ఇద్దరు సంతానం. తనతో పాటు తమ తమ్ముడు కడారి నాగరాజు సీపీ(ఎం) పార్టీ ఉద్యమంలోనర్సాపూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా,పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు.



విద్యాభ్యాసం..విధులు..

చదువుకునే రోజుల్లో అప్పటి పాఠ్యపుస్తకాల్లో మదర్ థెరిస్సా జీతం సేవ భావాలు ఒంటబట్టి తన వంతుగా ప్రజలకు ఏదైనా సేవ చేయాలనే ఉద్దేశంతో 1994లో 10 తరగతి పూర్తయిన వెంటనే అంగన్వాడి టీచర్‌గా 1994లోనే జాయిన్ అయ్యారు. అంగన్వాడి విధులు నిర్వహిస్తు డిగ్రీ (బీఏ) పాసైయ్యారు. ప్రభుత్వ టీచర్ గా పనిచేయడానికి అర్హత పరీక్ష రాసి పాసై తను టీచర్ ఉద్యోగానికి చేయడానికి అవకాశం ఉన్న సీఐటీయూ ప్రజా సంఘం కోసం తాను త్రున ప్రాయంగా వదులుకున్నానని తెలిపారు. ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ కార్మిక వర్గ ప్రయోజనాల కోసం తనవంతు కృషి చేయాలనే ఉద్దేశంతో వదులుకున్నారాన్నారు. గ్రామంలో టీచర్‌గా, ఆశా కార్యకర్తగా, ఐకెపి వివోఏ గా తాను విధులు నిర్వహిస్తు నిరంతరం ప్రజల్లో ఉండేవారు.

పార్టీలో ప్రస్తానం...

అదే సమయంలో సీఐటీయు, పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు హాజరై రంగారెడ్డి గారు బోధించిన దోపిడీ క్లాసు ప్రభావంతో పార్టీ విధానం పట్ల, సుందరయ్య జీవితలి త్యాగం, మరికొందరి మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాల వైపులి ఆకర్షితులయ్యారు.17 సంవత్సరా లుగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ ఉద్యోగానికి 2011 సంవత్సరంలో రాజీనామా చేసి పార్టీ ఉద్యమల్లోకి పూర్తి కాలం కార్యకర్తగా పార్టీ లోకి వచ్చారు. ప్రజల సమస్యల పట్ల అవగాహన పెంచుకుంటూ సీపీఎం పార్టీ సభ్యత్వం పొందారు. మండల శాఖ కార్యదర్శిగా, సీఐటీయూ నర్సాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా, ఆశ ,మధ్యాహ్న భోజన కార్మికులకు ,గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై పనిచేస్తున్నారు.

పోరాటాలు..

ముదిగొండ వీరుల భూపోరాట సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర పిలుపులో భాగంగా మెదక్ జిల్లా కోల్చారం మండలం లోని కొంగోడు గ్రామంలో 33 దళిత కుటుంబాల పోరాటంలో పార్టీ ధర్నాలో మారుపేరు నర్మదా పేరుతో ప్రత్యక్షంగా పాల్గొని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నా సందర్భంగా పోలీసుల అరెస్టులు అయ్యారు. నేడు ఒక్కో కుటుంబానికి 3 ఎకరాల చొప్పున వ్యవసాయ భూమినీ ,రెండు బోర్లు వేసుకుని పంటలు పండించుకుం టున్నారు. ఉమ్మడి జిల్లా, జిల్లా లు విడిపోయాక అల్లాదుర్గ్ , టెక్మాల్, పాపన్నపేట మండాలకు ఉపయోగపడే గుండు వాగు సాగునీరు కోసం ప్రత్యక్షంగా పోరాడారు. దీని ఫలితంగా అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పందించి మాట్లాడేలా గుండు వాగుకు బడ్జెట్ కేటాయింపులు చేస్తామని చెప్పారు. అనేక కార్మిక పోరాటాలు నిర్వహిస్తున్నారు. వ్యక్తి గత జీతాన్ని పార్టీ ఉద్యమాలకు అంకితం చేసి ఒంటరి మహిళగా సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్తున్నారు. ఉమ్మడి జిల్లా విడిపోయిన తర్వాత సంగారెడ్డి నుండి మెదక్ జిల్లా కు 2016 అక్టోబర్ నెలలో వచ్చారు. పార్టీ జిల్లా కమిటి సభ్యులుగా ,కార్యదర్శి సభ్యులుగా తను భాద్యతలు నిర్వర్తిస్తున్నారు. వ్యక్తిగతంగా ఎన్ని సమస్యలోచ్చిన, ఆటంకాలు ఎదురైనా ఒంటరిగా ,ఒంటరి మహిళగా తాను ఎదుర్కొని ఉద్యమాల్లో కొనసాగుతు న్నారన్నారు. చిన్నప్పుడు తన తల్లి దండ్రులు పెంచిన తీరు గాని,క్రమ శిక్షణ గాని తనకు ఉపయోగపడింద న్నారు. నవంబర్ 2,3 తేదీలలో తుప్రాన్ పట్టణం లో కామ్రేడ్ సీతా రాం ఏచూరి గారి ప్రాంగణంలో జరిగిన పార్టీ జిల్లా 15 వ మహాసభలో పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి శయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.





సమస్య ఏదైనా సీపీఐ(ఎం) పోరాటం

నవతెలంగాణ-దుబ్బాక



ఎక్కడ సమస్య ఉన్నా.. అన్యాయం జరిగినా ప్రజల పక్షాన నిలబడి..నేనున్నా అంటూ భరోసాను కల్పించే పార్టీ సీపీఐ(ఎం). దీక్షలు, ధర్నాలు, నిరసన లు, పాదయా త్రలు,రిలే నిరాహా ర దీక్షలు,సభల ద్వారా బాధిత ప్రజలను చైతన్యం చేస్తూ.. హక్కుల సాధన, పరిహా రాలు అందించడం వంటివి సీపీఐ(ఎం) పోరాట విజయాలు. ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులైన గొడ్డుబర్ల భాస్కర్. 1995 నుంచి 2011 వరకు బీడీ పరిశ్రమలో తన పర్మినెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసీ, సీపీఐ(ఎం)లో పూర్తి కాలం కార్యకర్తగా సేవ చేయడానికి పూనుకున్నాడు. ఈ క్రమంలో 2012 లో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్ నుంచి సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా అంచలంచెలుగా ఎదిగారు దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన గొడ్డుబర్ల భాస్కర్.

కార్మిక, రైతాంగ, ప్రజా ఉద్యమాలు..

2012 నుంచి దుబ్బాక కేంద్రంగా నియోజకవర్గ ప్రజలు ,కార్మికులు, రైతాంగం, పేదల పక్షాన నిలబడి సమ రశీల పోరాటాలు నిర్వహి స్తున్నారు. 2016 లో మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం న్యాయం చేయాలని, భూములు కోల్పోతున్న వారికి న్యాయమైన నష్టపరి హారం చెల్లించాలని మల్లన్న సాగర్ పోరాట కమిటీకి కన్వీనర్‌గా ఉద్యమాన్ని నడిపిం చారు. 15 రోజుల పాటు జైలు జీవితం గడిపారు. దుబ్బాకలో కాల్వ (కెనాల్) నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, నియోజకవర్గంలోని పలు గ్రామాలలో దళితుల ఇండ్ల స్థలాల కోసం పోరాటాలు చేశారు. నియోజక వర్గంలోని బీడీ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలని, స్కీం వర్కర్లు అయిన అంగన్వాడీ, ఆశా,గ్రామ సేవకులు, మధ్యాహ్న భోజన కార్మికులు,ఐకేపీ సీఏ, గ్రామపం చాయతి కార్మికులు, మున్సిపల్ కార్మికులు,విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాల కొరకు పోరాటాలు నిర్వహిం చారు. హమాలి భవన నిర్మాణం, ఆటో డ్రైవర్ల సమస్యలపైనా ఉద్యమాలు నిర్వహిం చారు. దుబ్బాక ప్రాంతంలో పరిశ్రమలు కొరకు సైకిల్ యాత్రలు చేశారు. దుబ్బాక ప్రాంతంలోని సోలా ర్ ప్లాంట్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు వేతనాలు పెంచాలని, వేధింపులు ఆపాలని విజయాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి.

నిర్వాసితుల పక్షాన పోరాటం..

మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలోనూ 2016 జూలై 1న ఎర్రవల్లి నుంచి పాదయాత్ర" ప్రారంభించడం జరిగింది. రిలే నిరాహార దీక్షలు,పాదయాత్రలు,ఆర్డీవో, కలెక్టరేట్ల ముందు ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్ష ,సంగారెడ్డి కలెక్టరేట్ ముందు నిర్వహి ంచడం జరిగింది.



కార్మిక వర్గ పక్షపాతి సీపీఐ(ఎం)

- ఎర్రజెండా పోరాటాల వల్లనే చారిత్రాత్మక వేతన ఒప్పందాలు
- జీతభత్యాల పోరాటాలే కాదు సామాజిక సేవా కార్యక్రమాలు
- రాష్ట్ర మహాసభలకు అపూర్వ ఆధరణ వచ్చింది
- సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా నాయకులు పాండురంగారెడ్డి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలోని ఏ రాజకీయ పార్టీ కూడా కార్మిక పక్షపాతిగా లేవు. అన్ని పార్టీలదీ పెట్టుబడిదారుల అనుకూల వైఖరే. ఒక్క సీపీఐ(ఎం) మాత్రమే కార్మిక వర్గ పక్షపాతిగా తన విధాన పత్రంలో రాసుకుంది. సంపద అందరికీ సమంగా దక్కాలని కోరుకునేదీ కూడా ఎర్రజెండానే. అందుకే కార్మిక వర్గం సీపీఐ(ఎం) నిర్వహించే ప్రజా ఉద్యమాల్లో మిలిటెంట్ పాత్ర పోషిస్తుంది. కార్మిక వర్గ నేతృత్వంలో విప్లవాన్ని సాధించగలమని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.

సమసమాజ స్థాపన కేవలం సోషలిజం ద్వారానే సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిజంలోనే అంతరాల్లేని సమాజం ఏర్పడుతుందన్నారు. అలాంటి గొప్ప సిద్ధాంతం కల్గిన సీపీఐ(ఎం) కార్మికులు, కర్షకులు, రైతులు, పేదలు, మహిళలు, దళితులు, గిరిజనులు సమస్యలు, హక్కుల కోసం పోరాడుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లయినా ఇప్పటికీ దేశంలోని పేదరికం తగ్గలేదని, అక్షరాక్షత సైతం అంతంత మాత్రమే ఉందన్నారు. ప్రజల కోసం ఎన్నుకోబడిన కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజల్ని ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నాయి. ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాల్ని కాలరాస్తున్నారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల లాభాల కోసం అనుకూలమైన చట్టాల్ని తెస్తున్నారు. ఇటీవల మోడీ 4 లేబర్ కోడ్‌లను తెచ్చారు. వాటి వల్ల కార్మికులు పోరాడిన సాధించుకున్న 8 గంటల పని విధానం పోయి 12 గంటల పనివిధానం వస్తదన్నారు. లేబర్ కోడ్‌లు, రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) దేశ వ్యాప్తంగా పోరాటలు చేసిందన్నారు. రాష్ట్రంలోనూ విద్యుత్, భూ పోరాటాలు, సామాజిక న్యాయ చైతన్య యాత్రలు, కనీస వేతనాల పెంపు పోరాటాలు చేసిందన్నారు. సీపీఐ(ఎం) బలపడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ముఖ్యంగా సీపీఐ(ఎం) నిజాయితీ, నిబద్దత, విలువలు కల్గిన పార్టీగా ఉందన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ తీసుకోని ఏకైనా రాజకీయ పార్టీ కేవలం సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడా భూ కబ్జాలు, ఆక్రమణలకు పాల్పడిన దాఖలాలుండవన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) రాబోయే కాలంలో మరిన్న పోరాటాలు నిర్వహించేందుకు రాష్ట్ర మహాసభల్ని సంగారెడ్డిలో నిర్వహిస్తుందన్నారు. మహాసభల జయప్రదం కోసం కార్మికులు, ప్రజల వద్దకెళ్లి సీపీఐఎం చేసిన పోరాటాలు వివరించిన సందర్భంలో అపూర్వ ఆధరణ చూశామన్నారు. కార్మికుల పక్షాన ఎర్రజెండా పోరాడి చారిత్రాత్మకంమైన వేతన ఒప్పందాలు చేసిన చరిత్ర ఉందన్నారు. అందుకే కార్మికులు రాష్ట్ర మహాసభలకు ఆత్మీయ ఆథిధ్యమిస్తున్న తీరు అద్భుతంగా ఉందన్నారు. పటాన్‌చెరు ప్రాంతంలో కార్మికులు నివాసముండే ప్రాంతాల్లో పది వేల కుటుంబాల్ని ఇంటింటికీ తిరిగి కలిశామన్నారు. సుమారు రూ.10 లక్షల వరకు విరాళాలు వచ్చాయన్నారు. కార్మికులు యూనియన్ తరపన్నే కాకుండా నివాస ప్రాంతాల్లోనూ పెద్ద ఎత్తున సహకరించారన్నారు. జీతభత్యాల పోరాటాలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సీపీఐఎం ముందుంటుంన్నారు. కార్మికులు, ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని పట్టించుకోవడం వల్లనే స్పందన వస్తుందన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఐఎం మహాసభల కోసం ప్రజల నుంచే విరాళాలు సేకరిస్తుందన్నారు. ఇతర రాజకీయ పార్టీల మాదిరి పెట్టుబడిదారుల నుంచి విరాళాలు తీసుకునే పద్ధతి సీపీఐఎంకు లేదన్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభల్లో తీసుకునే కర్తవ్యాల్ని ముందుకు తీసుకెళ్లేందుకు మరింత మిలిటెంట్‌గా పనిచేయాల్సిన అవసరముందన్నారు.

ప్రజా సమస్య పరిష్కారమే.. అజెండాగా ఎర్రజెండా పోరాటం...



కొంతమంది తమ రాజకీయ అవసరాల కోసం, తమ ఆస్తులను కాపాడుకోవడానికి జెండాలను తయారు చేసుకొని పోరాటం చేస్తుంటే, ప్రజా సమస్యల పరిష్కార మే తమ అజెండాగా ఎర్ర జెండా పోరాటం చేస్తుంది. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుంది. స్వతంత్రం వచ్చిన నాటి నుండి బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులు, సంపన్నుల కోసం చట్టాలు చేసి పరిపాలన చేస్తున్నారు. ధనవంతుల సంఖ్య పెరుగుతున్నది, పేదల సంఖ్య కూడా పెరుగుతుంది. ధనవంతుల సంఖ్య తగ్గి పేదల సంఖ్య తగ్గాలంటే ఎర్ర జెండా తోనే సాధ్యం. అందరికీ సమానత్వం, సమ సమాజ నిర్మాణం ఎర్ర జెండా లక్షయం.

గోపాలస్వామి, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఎర్రజెండా నీడలో ఎదిగిన బండ్ల



నవతెలంగాణ-గజ్వేల్

గత 30 ఏండ్ల క్రితం ఎర్రజెండా ఆశయాలకు ఆకర్షతుడై అంచెంచల్గా ఎదిగి కార్మిక నాయకునిగా ఎదిగిన కామ్రేడ్ బండ్ల స్వామి నేటికీ అదే స్ఫూర్తితో కొనసాగుతు న్నారు. పూర్వ కొండపాక మండలం ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో బండ్ల నారాయణ, అంజమ్మ దంపతులకు 1975 జూలై 5వ పేద వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించారు. ఆరో తరగతి వరకు ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో చదివి 10వ తరగతి వరకు సిద్దిపేట జిల్లా తడకపల్లి బీసీ హాస్టల్లో పూర్తి చేశారు. 1992 నుండి 94 లో సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ పూర్తి చేశారు. ఈ క్రమంలోనే విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ లో చేరారు. పటాన్చెరువు1995-96 ప్రాంతంలో పారిశ్రామిక ప్రాంతంలో విజయ ఎలక్ట్రికల్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికునిగా చేరారు. 1996- 97లో రామచంద్రపురంలోని బీహెచ్ఈ ఎల్‌లో అప్రెంటిస్ పూర్తి చేశారు. అనంతరం 1997లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో గల రాణి బ్రేక్ లైనర్ పరిశ్రమలో కార్మికునిగా చేరారు. ఆ సమయంలో గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ సమీపంలో ఉన్న ఆర్‌బీఎల్ పరిశ్రమలో టీఎన్టీయూసీ సంఘం ఉండేది, దానిని సీఐటీయూలో విలీనం చేయించడంలో బండ్లస్వామి కృషి చేశారు. 2001 లో సీఐటీయూ సభ్యత్వం పొంది ఆర్బిఎల్‌లో ఉప ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యునిగా గజ్వేల్ డివిజన్ అధ్యక్షులుగా సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగారు. 2018 లో సిద్దిపేట జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి బాధ్యతలు 2021లో జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగారు. 2000 లో సీపీఐ(ఎం) సభ్యులుగా సభ్యత్వం పొందారు. గజ్వేల్ ప్రాంతంలో అసంఘటిత కార్మికుల పక్షాన పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ప్రజా పోరాటాలలో తనదైన ముద్ర కనబరు స్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ ఉద్యమం మరువలేనిది అన్నా రు. ఆ ఉద్యమం తమ లాంటి వారికి అనేక పాఠాలు నేర్పిం దన్నారు.

పేదలకు అండగా సీపీఐ(ఎం)



నవతెలంగాణ-గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో సీపీఐ(ఎం) పోరాటాల ద్వారా అనేకమంది పేదలకు న్యాయం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ గజ్వేల్ పాత తాలూక పరిధిలో అనేక కార్యక్రమాలను ఎర్రజెండా పార్టీ చేపట్టి పేదలకు అండగా నిలబడ్డది. గత మూడు దశాబ్దాలు పైగా గజ్వేల్ ప్రాంతంలో పేదలకు ఇండ్లు, భూములు దక్కాలని పోరాటం సాగించింది. దీని మూలంగా గజ్వేల్, వర్గల్, ములుగు, కొండపాక, జగదేపూర్, తూప్రాన్, మనోహరాబాద్ ప్రాంతంలో పేదలకు ఇండ్ల స్థలాలు దక్కాయి. నెలలు తరబడి పేదలు టెంట్లు వేసుకొని దీక్షలు చేస్తే ఎర్రజెండా అండగా నిలబడి పోరాటం చేసింది. పేదలకు న్యాయం జరిగే వరకు ముందుంది.

చుక్క రాములు నాయకత్వంలో పాదయాత్ర...

సింగూర్ జలాలు సాగుకు, తాగునీరుకు గజ్వేల్ సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాలకు అందించాలని 43 రోజులు సీపీఐ(ఎం) పాదయాత్ర నిర్వహించింది. పార్టీ సీనియర్ నాయకులు చుక్క రాములు నాయకత్వంలో పాదయాత్ర నిర్వహించి అప్పటి ప్రభుత్వాన్ని సింగూర్ జలాల విషయంలో నిలదీసింది. పార్టీ చేపట్టిన పాదయాత్రలకు పార్టీలకు అతీతంగా సంఘీభావం తెలిపి ఎర్రజెండాకు సై అన్నారు. ఆ ఫలితమే ఇప్పుడు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణాలు జరిగినట్లు ఇప్పటికే ప్రజలు చర్చించుకుంటారు. ఈ రెండు ప్రాజెక్టుల మూలంగా సిద్దిపేట జిల్లాలో సాగునీరు అందుతుందని దీనికి మూలం సీపీఐ(ఎం) పోరాటమేనని ప్రజలు చర్చించుకోవడం కనిపిస్తుంది.

సీపీఐ(ఎం) పోరాటంతో సిద్దిపేట జిల్లాలో ఉపాధి..

సిద్దిపేట జిల్లాలో ఉపాధి అవకాశాలు కలగాలంటే పరిశ్రమలు తీసుకురావాలని పోరాటం సాగించిన సంఘటనలు మరువలేనివి. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత సీపీఐ(ఎం) అనుబంధ సంఘాలకు ఉందని కార్మిక సంఘాలు చెప్పుకొంటున్నాయి. పరిశ్రమ లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వలస పోయి కుటుంబాల ఆగమవుతున్నాయని అప్పట్లో పార్టీ డిమాండ్ చేసింది. దీని ద్వారానే గజ్వేల్ నియోజకవర్గం లోని తూప్రాన్, మనోహరాబాద్, వర్గల్, ములుగు, గజ్వేల్ తదితరు ప్రాంతాల్లో చిన్న పెద్ద పరిశ్రమలు ఇక్కడ స్థానికంగా ఏర్పాటు చేశారు. భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి కూడా కొందరికి ఉపాధి కల్పించారు. ఇదంతా ఎర్రజెండా పోరాటం వల్లే జరిగిందని ఉపాధి పొందుతున్న కార్మికులు భావిస్తున్నారు.

పేద ప్రజల సంక్షేమ పథకాల కోసం పోరాటం..

గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ఉపాధి చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రతి ఒక్కరికి కార్డు ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసింది. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాలు సకాలంలో చెల్లించాలని ఉద్యమాలు చేసిన ఘనత పార్టీ ఉంది. గజ్వేల్ ప్రాంతంలో పార్టీ పోరాటం వల్లే అనేక గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇల్లు పేదలకు దక్కినట్లు చెప్పాలి. గజ్వేల్ పట్టణంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కాలని పోరాటాలు ఇప్పటికి కొనసాగుతున్నాయి. ఇంద్రజల పథకం, భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల చొప్పున భూమిని కేటాయించాలని అది సాగుభూమి ఉండాలని గత ప్రభుత్వాలపై ఎర్ర జెండా ఒత్తిడి తీసుకొచ్చింది. దీని ద్వారా సిద్దిపేట జిల్లాలో 12 మండలాల్లో మాత్రమే ఈ పథకాన్ని గత ప్రభుత్వం నాలుగు వేల ఎకరాల భూమిని పంపిణీ చేసింది. అయితే భూమి ఇచ్చినప్పటికీ సాగుకు అనుగుణంగా మార్చాలని నిధులు కేటాయించాలని పార్టీ పోరాటం చేస్తే కొంతమంది లబ్ధిదారులకు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. మరి కొంతమందికి ఉపాధి హామీ ద్వారా ఆ పథకానికి నిధులు మంజూ రు చేసింది. కార్మిక, కర్షిక, అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తూ ముందుకు వస్తుంది. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొంతవరకు కదలటానికి ఎర్రజెండే కారణమని ప్రజలు చెప్పుకొంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎర్రజెండా పోరాటంతో అనేకమంది పేదలకు నీడనిచ్చిందని చెప్పాలి.



10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత ఎర్రజెండాదే..



ప్రపంచంలో ఏ జెండా కూడా దున్నే వాడిది భూమి నినాదాన్ని తేలేదు, పేదలకు లక్షల ఎకరాల భూమిని పంచలేదు, కానీ కేవలం ఎర్రజెండా మాత్రమే దున్నే వాడిది భూమి అని నినాదంతో, 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుంది. ప్రజలను వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించిన పార్టీ సిపిఐఎం. వ్యాపారులకు జీఎస్టీ వల్ల నష్టం జరుగుతుందని వారి పక్షాన పోరాటం చేసిన జెండా ఎర్ర జెండా. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ సిపిఐఎం.

-శశిధర్, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.

అంతరాల్లేని సమాజం కోసం పోరుబాట

- విద్యార్థి దశలోనే ఉమ్మడి జిల్లా బాధ్యతలు
- సామాజిక న్యాయం, కనీస వేతనాల పోరాటాలు
- రాష్ట్ర మహాసభల స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంతరాల్లేని సమాజం కోసం పోరుబాటనెంచుకున్నాడు. విద్యార్థి దశలోనే వామపక్ష బావజాలం వైపు ఆకర్షితులయ్యాడు. ఉమ్మడి మెదక్ జిల్లాలో విద్యార్థి, కార్మిక, సామాజిక సంఘాల్లో వివిద బాధ్యతల్ని నిర్వహించాడు. భూస్వామ్య బావజాలం ప్రబలంగా ఉన్న ప్రాంతం నుంచి వచ్చి మెరుగైన సమాజ స్థాపన కోసం ప్రజా ఉద్యమ ఫథాను ఎంచుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.



ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతి పరమైన అంతరాల్లేని సమసమాజం కోసం పోరుబాట వైపు అడుగులేశాడు. విద్యార్థి దశలోనే ఎస్ఎఫ్ఐ బాధ్యల్లోకి వచ్చి తర్వాత ప్రజా సంఘాల్లో పార్టీలో అనేక బాధ్యతల్లో పనిచేస్తూ వస్తున్నాడు. పార్టీ నేర్పిన క్రమశిక్షణతో ప్రజల కోసం నిరంతరం పార్టీ ఇచ్చిన బాధ్యతల్ని నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన మాట్లాడారు.

1999లో విద్యార్థి దశలోనే సంగారెడ్డిలోని తారా డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పని చేశాడు. సమాజంలోని అసమానతలు, అంతరాలను చిన్నప్పుడే చవిచూసినందున సమసమాజం కోసం ఎస్ఎఫ్ఐ చేస్తున్న పోరాటాలు, ఆందోళనలో చురుగ్గా పాల్గొన్నారు. అనంతికాలంలోనే ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన అతిమేల మాణిక్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన తర్వాత పార్టీ బాధ్యతలు చూశానన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా అయ్యాక సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కార్మిక వర్గం కోసం అనేక ఉద్యమాలు నడిపామన్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంతంలో పార్టీ బాధ్యతలు చూశానన్నారు. సామాజిక ఉద్యమాల్ని మరింత బలోపేతం చేసేందుకు కెవీపీఎస్‌ను విస్తరించామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులు పనిచేసిన సమయంలో అనేక సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించానన్నారు. దళితులపై జరిగే దాడులు, హత్యలు, అత్యాచార సంఘటనలపై స్పందిందిచ దోషుల్ని శిక్షించే వరకు మిలిటెంట్ ఉద్యమాన్ని నడిపామన్నారు. దళితులు, ఇతర సామాజిక వర్గాలకు ఎర్రజెండా అండగా ఉంటుందన్న భరోసాను ఇవ్వగలిగామన్నారు. పార్టీ నేర్పిన క్రమశిక్షణ, నిబద్దతతో పార్టీ సెంటర్ బాధ్యతలు చూస్తు పార్టీ విస్తరణ కోసం కృషి చేస్తున్నాని పేర్కొన్నాఉరు.



నిర్బంధాల్ని తట్టుకొని ప్రజా ఉద్యమ బాట



నవతెలంగాణ -మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థి దశలోనే ఉద్యమ బాట పట్టారు. సంగారెడ్డిలోని తారా డిగ్రీ కళాశాలలో చేరిన తర్వాత ఎబీవీపీతో జరిగిన ఘర్షణలో యాక్టీవ్‌గా ఉన్నాడు. సెమినార్స్, స్టడీ సర్కిల్స్ ద్వారా ఎస్ఎఫ్ఐ సిద్ధాంతాల పట్ల మరింత అవగహన పెంచుకున్నారు. అలా విద్యార్థి ఉద్యమంలో క్రీయాశీలన నాయకుడుగా ఎదిగి ప్రజాతంత్ర ఉద్యమంలో పనిచేయాలని నిర్ణయించు కున్నాడు. సమసమాజ స్థాపన కోసం పని చేయాలని నిర్ణయించిన తర్వాత వృత్తి విప్లవకారుడుగా బాధ్యతల్లోకి వచ్చారు. అనాటి నుండి ఇప్పటి వరకు ప్రజా ఉద్యమంలో పనిచేస్తున్న సదాశివపేట సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఆయన **నవతెలంగాణ ప్రాంతీయు ప్రతినిధి**కి ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలు...

2004లో డిగ్రీలో చేరిన తర్వాత తారా కళాశాలలో ఎస్ఎఫ్ఐ, ఎబీవీపీ బలమైన విద్యార్థి సంఘాలుగా ఉండేవన్నారు. ఆ దశలోనే ఎస్ఎఫ్ఐలో చేరి చురుకైన కార్యకర్తలగా పనిచేరానని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే సమాజం గురించి ఆలోచింప చేసిన ఎస్ఎఫ్ఐ సిద్ధాంతాల పట్ల లోతైన అవగనహన వచ్చాక 2008లో సీఐటీయూ బాధ్యతల్లోకి వచ్చానని తెలిపారు. 2009లో పూర్తి కాలం కార్యకర్తలగా ప్రజా సంఘాల బాధ్యతల్లోకి వచ్చానని పేర్కొన్నారు. సదాశివపేట ప్రాంతంలో నివాస ప్రాంతం, క్లస్టర్ బాధత్యలు, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉండి 6 సంవత్సరాల పాటు డివిజన్ కార్యదర్శిగా పనిచేశానన్నారు. వివిద ప్రజా పోరాటాల సందర్భంగా 13 కేసులు నమోదయ్యాయని, జైలు జీవితం కూడా గడిపానన్నారు. అయినా నమ్మిన సిద్దాంతం కోసం ప్రజల కోసం పనిచేస్తున్నానన్నారు. సదాశివపేట ఏరియాలో పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని దశల వారిగా అనేక పోరాటాలు చేశామన్నారు. గడిచిన 9 నెలల కాలంలోనే సదాశివపేటలో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని నిరంతరంగా ఆందోళన చేశమన్నారు. 30 బస్తీల్లో ఒకే రోజు నిరహార దీక్షలు చే పట్టి ప్రభుత్వంపై తీవ్రమైన వత్తిడి తెచ్చేలా పేదలు ఐక్యంగా ఇళ్ల స్థలాల పోరాటంలో పాల్గొన్నారన్నారు. ప్రభుత్వ స్థలంలో పేదలు గుడిసెలేసుకుని పోరాడితే నిర్బంధం ప్రయోగించినా ధైర్యంలో పేదల పక్షాన సీపీఐ(ఎం) నిలబడిందన్నారు. ఆర్ఎస్ఎస్‌కు పట్టున్న సదాశివపేట ప్రాంతం లో పేదలు, కార్మికులు, కష్టజీవుల్ని ఐక్యం చేసి ఎర్రజెండాను ఎగరేస్తున్న క్రమంలో అనేక నిర్బంధాల్ని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం ప్రజల వద్దకెళ్లి విరాళాలు సేకరించామన్నారు. ఎర్రజెండా వెనకాల ప్రజల్ని సమీకరించి పోరాడిన ఫలితంగా 140 కుటుంబాలు 12 ఏళ్లుగా గుడిసెలు, ఇళ్లు కట్టుకుని నివాసముంటు న్నారన్నారు. భగత్‌సింగ్ నగర్ పేరిట పేదలు సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా జీవిస్తున్న పరిస్థితి ఉందన్నారు. అక్కడ పేదలు తమ కోసం నిలబడిన ఎర్రజెండాను అక్కున చేర్చుకోవడమే కాకుండా పార్టీ శాఖను కూడా ఏర్పాటు చేసుకుని పార్టీ వెనకాల నడుస్తున్న పరిస్థితి ఉందన్నారు. పేదల సమస్యలతో పాటు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న కనీస వేతనాలు, బోనస్, పీఎఫ్, ఇఎస్ఐ వంటి సదుపాయాల కోసం కూడా అనేక పో రాటాలు నడిపామన్నారు. పేదల కోసం నిలబడి కొట్లాడిన సీపీఐ(ఎం) మహాసభలకు పెద్ద ఎత్తున కష్టజీవుల నుంచి స్పందన, ఆధరణ లభించిందన్నారు. ఇంటింటికీ వెళ్లి మాస్ ఫండ్స్ క్యాంపెయిన్ నిర్వహించామన్నారు. యువత చెడు అలవాట్ల వైపు మల్లకుండా చైతన్య పర్చేందుకు మహాసభల సందర్భంగా క్రికెట్ టర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు బహుమతుల్ని అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా అందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని పోరాడే సీపీఐ(ఎం) మహాసభల సందర్భంగా కూడా సదాశివపేట ప్రాంతంలో మూడు మెడికల్ క్యాంపులు, మూడు సెమినార్స్ నిర్వహించామన్నారు. 25న సంగారెడ్డిలో జరిగే పార్టీ బహిరంగ సభలకు మా ప్రాంతం నుంచి భారీ ఎత్తున పేదలు, కార్మికులు తరలిరానున్నారు.









సుందరయ్య ప్రేరణతో ప్రజా ఉద్యమంలోకి

- కార్మికోద్యమ విస్తరణలో క్రీయాశీల పాత్ర
- కనీస వేతన సంఘం సభ్యులుగా...
- కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, ఆహ్వాన సంఘం వైస్ చైరెమన్ జే.మల్లిఖార్జున్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులుగా ఉన్న జే.మల్లిఖార్జున్ ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంలో ముఖ్య నాయకులుగా ఉన్నారు. 1996లో తొలుత ఏర్పడిన పటాన్‌చెరు సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సభ్యులుగా బాధ్యతల్లోకి వచ్చారు. ఆల్విన్ వాచ్ పరిశ్రమ మూత పడిన తర్వాత 2000 సంవత్సరంలో పూర్తి కాలం కార్యకర్తలగా వచ్చారు. పనిచేస్తున్న ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించానన్నారు. అనేక పరిశ్రమల్లో యూనియన్లు స్థాపించామన్నారు. కార్మికులకు కనీస వేతనాల అమలు, బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయల కోసం సమరశీల పోరాడాలు నడిపినట్లు తెలిపారు. పలు పరిశ్రమల యూనియన్లకు గౌరవాధ్యక్షులుగా అధ్యక్షులుగా సలహాదారులుగా పనిచేశామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 46 మండలాల్లో సీఐటీయూ విస్తరణ, నిర్మాణం చేశామన్నారు. 2016 నుండి రాష్ట్ర కేంద్రం నుంచి సీఐటీయూ బాధ్యతలు చూస్తునే ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు మెడ్చేల్ జిల్లాలో కొన్ని పరిశ్రమల్లో ప్రత్యేక బాధ్యులుగా ఉన్నానన్నారు. గత ప్రభుత్వంలో కనీస వేతన సలహా మండలి సభ్యులుగా పనిచేశానన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాల్ని పెంచే విషయంలో యాజమాన్యాల దోపిడికి దోహదపడేలా వ్యవహారిస్తున్నాయన్నారు. తోషిబా పరిశ్రమలో 4 సార్లు, రాణీబ్రేక్‌లైనింగ్స్, సుగుణ, ఆల్‌ఖాబీర్, సెనర్జీ, గ్లోబల్ టవర్స్, ఇండస్ మెడికేర్, ప్రిమియర్, మద్రమ్స్, పార్లర్ వంటి పరిశ్రమల్లో అధ్యక్షులుగా బాధ్యతలు చూసినట్లు పేర్కొన్నారు. కిర్బీ, పెన్నార్, టిబ్రవాలా ఎలక్ట్రికల్ పరిశ్రమల్లో గౌరవాధ్యక్షులుగా బాధ్యతలు చూస్తున్నాని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు కుదుర్చడంలో సీపీఐ(ఎం) ముందుందన్నారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల పెంపుదల కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. పటాన్‌చెరు ప్రాంతంలో ప్రజా ఉద్యమాల్లో ముఖ్య భూమిక వహించిన ఆయన గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా కూడా పోటీ చేశారు. రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం కార్మికులు, కష్టజీవుల్ని కలిసి ఇంటింటికీ సీపీఐ(ఎం) కార్యక్రమం ద్వారా విరాళాలు సేకరించడంలో ముఖ్య బాధ్యులుగా ఉన్నారు. ఆహ్వాన సంఘం వైస్ చైర్మెన్‌గా మహాసభల నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు.

నాన్న, చిన్నాన్న ప్రోత్సాహం, ఆదర్శ కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య ప్రేరణతో కమ్యూనిస్టు భావజాలానికి ప్రభావితమయ్యారు. సీపీఐ(ఎం) వైపు అడుగులేసిన అనతి కాలంలోనే 1985 ఆనాటి విడయా ప్రస్తుత శాండ్విక్ పరిశ్రమల్లో బాధ్యతల్లోకి వచ్చారు. సీపీఐ(ఎం) పూర్తి కాలం కార్యకర్తలగా ప్రజా ఉద్యమ ప్రస్తానాన్ని ప్రారంభించి సుదీర్ఘ కాలంగా ఉమ్మడి మెదక్ జిల్లా, రాష్ట్ర స్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జే.మల్లిఖార్జున్ పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.

క్షేత్ర స్థాయి నుండి రాష్ట్ర కమిటీ వరకు

- విద్యార్థి దశలోనే క్రీయాశీల పాత్ర
- కేవీపీఎస్, ఎన్‌పీఆర్‌డీలో బలమైన పోరాటాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

క్షేత్రస్థాయి నుంచి విద్యార్థి ఉద్యమంలోకి వచ్చి పార్టీ రాష్ట్ర కమిటీ వరకు ఎదిగారు. విద్యార్థి దశలోనే క్రీయాశీలకంగా పని చేసి ఆ తర్వాత ప్రజా సంఘాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా బాధ్యతలు నిర్వహించారు. కేవీపీఎస్, ఎన్‌పీఆర్‌డీ బాధ్యతలు చూస్తూ ప్రజా ఉద్యమంలో కొనసాగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమటీ సభ్యులు ఎం.అడివయ్య పార్టీ మహాసభల సందర్భంగా నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలం వైపు ఆకర్షితులయ్యారు. ఎస్ఎఫ్ఐలో చేరిన తర్వాత యాక్టీవ్ కార్యకర్తగా నాయకుడిగా పనిచేశారు. 2001లో ఎస్ఎఫ్ఐలో చేరిన ఆయన వివిద ప్రజా సంఘాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా బాధ్యతలు చూసిన ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా కార్యదర్శిగా పని చేశానన్నారు. విద్యార్థులకు సమస్యలతో పాటు హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని కోరుతూ అనేక దశల్లో సైకిల్ యాత్రలు నిర్వహించిన ఫలితంగానే అప్పటి ప్రభుత్వాలు సమస్యల్ని పరిష్కరించాయన్నారు. ఆ తర్వాత 2007లో సంగారెడ్డి పార్టీ బాధ్యతలు చూశానన్నారు. 2008 నుంచి 2016 వరకు ఉమ్మడి జిల్లాలో కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సందర్భంగా అనేక ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించామన్నారు. దేవాలయ ప్రవేశం, రెండు గ్లాసుల పద్దతి, అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడం వంటి సంఘటనలపై దళితుల్ని సమీకరించి సమరశీలంగా ఉద్యమించామన్నారు. సామాజిక న్యాయం కోసం అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా సామాజిక వర్గాల్లో సీపీఐఎంకు మంచి ఆధరణ లభించిందన్నారు. ఎల్లారం, ఎల్గొయి, సిరిపురం వంటి గ్రామాల్లో ప్రతిఘటన పోరాటాలు చేయడం గొప్ప అనుభూతి అన్నారు. రాష్ట్రంలోనే తొలిసారి ఉమ్మడి మెదక్ జిల్లాలో డప్పు కళాకారుల్ని సమీకరించి సంఘం ఏర్పాటు చేయడంతో పాటు నిర్మాణం చేశామన్నారు. కొంత కాలం డీవైఎఫ్ఐ బాధ్యతలు చూశానని జహీరాబాద్ ప్రాంతంలో స్థానికులకే ఉద్యోగాలివ్వాలని పోరాడి సాధించామన్నారు. వికలాంగుల హక్కుల సాధన కోసం ఎన్‌పీఆర్‌డీ ఉమ్మడి మెదక్ జిల్లా బాధ్యతలు చూశానన్నారు. ఉపాధి హామీలో జాబ్‌కార్డులు, ఉద్యోగ భర్తీలో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలని పోరాడి సాధించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల్ని సమీకరించి కలెక్టరేట్ల ముట్టడి, దీక్షలు, చలో హైదరాబాద్ వంటి కార్యక్రమాలు ద్వారా పోరాటాలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వికలాంగుల పట్ల నిర్లక్షంగా వ్యవహారిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐఎం రాష్ట్ర మహాసభల్లో చర్చించి పోరాట కర్తవ్యాల్ని రూపొందిస్తామన్నారు. సంగారెడ్డిలో జరిగే మహాసభలు ప్రజా ఉద్యమాలకు మరింత ఊపునిస్తాయన్నరు. పీడిత ప్రజల కోసం పోరాడే సీపీఐఎం పట్ల ఆధరణ పెరుగుతుందన్నారు. బూర్జువా పార్టీలు ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చాక వారిని విస్మరిస్తున్నాయన్నారు. రాబోయే కాలంలో సమరశీల ఉద్యమాలు చేపట్టేందుకు మహాసభలు దోహదపడనున్నాయని పేర్కొన్నారు.

విద్యార్థి ఉద్యమం నుంచి విప్లవ పయణం

- ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రజా సంఘాల నిర్మాణం
- కార్మికులు, పేదల పక్షాన అనేక పోరాటాల్లో చురుకైన పాత్ర
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థి ఉద్యమంలో క్రీయాశీలక పాత్ర పోషించి విప్లవ పంథాను ఎంచుకున్నారు. ఎస్ఎఫ్ఐ నాయకుడుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. అనంతరం కార్మికులు, గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల్ని సంఘటితం చేసే ప్రజా సంఘాల్లో వివిద స్థాయిలో బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘ కాలంగా సీపీఐ(ఎం) ప్రజా పోరాటాల్లో పనిచేస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.

1991లో ఎస్ఎఫ్ఐలో ఉద్యమ ప్రస్తానాన్ని ప్రారంభించిన రాజయ్య సుదీర్ఘ కాలంగా కమ్యూనిస్టు ప్రజా ఉద్యమంలో కొనసాగుతున్నారు. 1994 నుండి పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా చేసిన ఆయన 30 ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్నారు. వ్యకాసలో కేంద్ర కమిటీ సభ్యులుగా సీఐటీయూలో ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు మొదటి జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ఆయన మహాసభల సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శిగా పనిచేశానన్నారు. ఆ తర్వాత జిల్లాలో సామాజక వర్గాలను ఆర్గనైజ్ చేయడం కోసం కేవీపీఎస్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శిగా కూడా 8 ఏళ్ల పాటు పనిచేశానన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశానన్నారు. ఆ తర్వాత పార్టీ ప్రజా సంఘాల అవసరాల రిత్య సీఐటీయూ జిల్లా కార్యదర్శిగా కొనసాగానన్నారు. సిద్ధిపేటలో కూలిరేట్ల పోరాటం, ఝరాసంగం, చేగుంట, జహీరాబాద్, నర్సాపూర్ వంటి ప్రాంతాల్లో భూ పోరాటాలు నడిపామన్నారు. సామాజిక న్యాయం కోసం సైకిల్ యాత్రలు, దేవాలయ ప్రవేశాలు, రెండు గ్లాసుల విధానాన్ని ప్రతిఘటిస్తూ ఉద్యమాలు చేశామన్నారు. కార్మికుల వేతనాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఆశాలు, మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నడిపామన్నారు. బొల్లారం, ఖాజిపల్లి ప్రాంతాల్లో పరిశ్రమల్లో కార్మికుల వేతన సమస్యలతో పాటు నివాస ప్రాంతాల్లోనూ అనేక సమస్యలపై సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాది మంది వలస కార్మికులు పని చేస్తున్నారని, వారికి కనీస వేతనాల్లేవన్నారు. 12 గంటల పాటు పనిచేయిస్తూ శ్రమ దోపిడికి చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని కూడా అనేక ఉద్యమాలు నడిపామన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మెరుగైన నష్టపరిహారం ఇప్పించడంలో సీపీఎం ముందుందున్నారు. కార్మికుల పక్షపాతిగా ఉన్న సీపీఐఎం పట్ల కార్మికుల్లో ఆత్మీయ ఆధరణ లభిస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచనలేకుండా సహాకరిస్తున్నారన్నారు. పటాన్‌చెరు ప్రాంతంలో ఎర్రజెండా తప్ప మరే రాజకీయ పార్టీ కూడా కార్మికులు, ప్రజలు, కష్టజీవుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాలుష్య సమస్య, రోడ్లు, ఇంటి స్థలాలు, కనీస వేతనాలు, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సదుపాయాల కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు, ఆందోళనలు నడిపిన పరిస్థితి ఉందన్నారు. సంగారెడ్డిలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభలు ఈ ప్రాంత ఉద్యమానికి మరింద దోహదపడనుందన్నారు.

ప్రజా పోరాటాలకు వేదికకానున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

- ఎర్రజెండా పోరాటాల ప్రభావంతో పార్టీలోకి
- భూ పోరాటాలు, కనీస వేతన ఉద్యమాల్లో
- కార్మిక వర్గ పక్షపాతి సీపీఐ(ఎం)
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కష్టజీవుల హక్కులు, రైతుల భూముల రక్షణ కోసం ఎర్రజెండా నిర్వహించిన పోరాటాల ప్రభావంతో సీపీఐ(ఎం) వైపు ఆకర్షితులయ్యారు. జహీరాబాద్ ప్రాంతంలో సమశీలంగా ప్రజల కోసం కొట్లాడుతున్న ఎర్రజెండా నీడలోనే సమసమాజం సాధ్యపడుతుందని విశ్వసించారు. తాను సైతం కష్టజీవుల రాజ్యం కోసం పోరాటాల్నే వృత్తి ఎంచుకునేందుకు సిద్ధపడిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు.

జహీరాబాద్ ప్రాంతంలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులెదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాల ప్రేరణతో 2001లో ఎర్రజెండా పార్టీలో చేరారు. పేదలపై భూస్వాములు సాగించిన దాడుల్ని ఎర్రజెండా మొక్కవోని దైర్యంతో ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడిన తీరు తనను సీపీఐ(ఎం) వైపు ఆకర్షించేలా చేసిందన్నారు. అప్పటి నుంచే సీపీఐ(ఎం) పని చేయాలని నిర్ణయించుకున్నాని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూలో సుదీర్ఘ కాలంగా జిల్లా బాధ్యల్లో ఉంటూ అనేక మిలిటెంట్ పోరాటాలు నిర్వహించామన్నారు. వ్యవసాయ కార్మికులకు కూలిరేట్లు పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు పని దినాలు, కూలీ డబ్బుల చెల్లింపు వంటి సమస్యలపై అనేక పోరాటాలు నడిపామని తెలిపారు. జహీరాబాద్, రాయికోడ్ వంటి ప్రాంతాల్లో గ్రామీణ పేదల సమస్యలపై నిరంతర ఉద్యమాలు నిర్వహించామన్నారు. పదేళ్లుగా సీఐటీయూ బాధ్యతల్లో కార్మికులకు కనీస వేతనాలు, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, అసంఘటిత రంగంలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు,ఉద్యమాలు చేయడం ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని పేర్కొన్నారు. కార్మిక వర్గ పక్షపాతిగా ఉన్న సీపీఐ(ఎం) వెనకాల అన్ని రంగాల్లోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల్లోకి వస్తున్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ఎర్రజెండా పోరాటాల వల్లనే మెరుగైన వేతన ఒపందాలు జరుగుతున్నాయన్నారు. స్కీం వర్కర్లగా ఉన్న ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్నా భోజనం, వీఓఎలకు కనీస వేతనాలు, పర్మినెంట్ కోసం అనేక సమ్మె పోరాటాలు, కలెక్టరేట్ల ముట్టడి వంటి పోరాట కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ఆందోళనలు చేశామన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న సంగారెడ్డి జిల్లాలోని అనేక పరిశ్రమల్లో ఎర్రజెండా పోరాటం వల్ల చారిత్రాత్మక వేతన ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. సంగారెడ్డి ప్రాంతంలో భూమి, కూలి, కనీస వేతనా సమస్యలపై పోరాటాలు, సమ్మెలు చేశామన్నారు. పార్టీ రాష్ట్ర 4వ మహాసభలకు కార్మికులు ఆత్మీయ ఆథిధ్యమిస్తున్న తీరు అద్భుతంగా ఉందన్నారు. 25న జరిగే బహిరంగ సభకు కార్మికులు, కష్టజీవులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలు ప్రజా పోరాటాలకు వేదిక కానున్నాయన్నారు.


CPI(M) తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలకు విచ్చేస్తున్న
అఖిల భారత, రాష్ట్ర నాయకత్వానికి, వివిధ జిల్లాల నుండి వస్తున్న ప్రతినిధులకు
స్వాగతం - సుస్వాగతం
25 - 28 సంగారెడ్డి
Com. Chukka Ramulu
CITU Telangana state President
SEU President
P. Pandu Ranga Reddy
Working President
M. Manohar
General Secretary
A. Veera Rao
Vice President
V. Sadashiva Rddy
Joint Secretary
H. Venkat Rao
Treasurer
Executive Member
Executive Member
Executive Member
Executive Member
CPIM
TELANGANA
4th CONFERENCE
2025 JANUARY 25-28
SANGAREDDY
Executive Member
Executive Member
Executive Member
Executive Member
Executive Member
SANDVIK EMPLOYEES UNION
CITU
ESTD.1985
శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్
ముత్తంగి
రి. నెం. A-1001
CITU అనుబంధం
పటాన్‌చెరు

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి



కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిదామోదర్ రాజనర్సింహ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని.. వారి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు విఠల్ గౌడ్, సురేందర్ గౌడ్, కలుగీత కార్మిక సంఘం సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్, అశోక్ గౌడ్, వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు

నవతెలంగాణ-నారాయణఖేరూరల్



నేడు(శనివారం) నేషనల్ ఓటర్స్ డేను పురస్కరించుకొని నారాయణఖేడ్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ప్రత్యేక ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతంగా కొనసాగడంలో ఓటు హక్కు అమూల్యమైనదిగా నిలుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించటంతో రంగు రంగుల ముగ్గుల పోటీలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన సంగారెడ్డి





నేటి నుంచే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు

- 25న పీఎస్ఆర్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ
- మధ్యాహ్నం 2 గంటలకు ఐబీ నుంచి ప్రదర్శన
- భారీగా తరలిరానున్న కార్మికులు, కర్షకులు
- 26-28 తేదీల్లో ప్రతినిధుల సభలు
- ఎటు చూసినా ఎరుపుమయమే
- ప్రతినిధులు, నాయకులకు వసతులు, భోజన ఏర్పాట్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. మహాసభల కోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ఎర్రజెండాలు...తోరణాలు... హోర్డింగ్స్... ఆర్చీలు..ఫ్లెక్సీలతో సంగారెడ్డి ఎరుపెక్కి పోయింది. ఎటు చూసినా ఎరుపుమయంగా మారింది. నాలుగు రోజుల పాటు జరగనున్న రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం భారీ ఏర్పాట్లు చేసింది. రెండు నెలలుగా మహాసభల జయప్రదం కోసం అనేక రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. 25న పీఎస్ఆర్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ...26-28 తేదీల్లో గోకుల్ గార్డెన్‌లో ప్రతినిధుల సభలు జరగనున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) శ్రేణులు బహిరంగ సభకు భారీగా తరలిరానున్నారు.

నేడు బహిరంగ సభ.. ప్రదర్శన

రాష్ట్ర మహాసభల సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఐబీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా ఎర్రదండు కవాతు తొక్కనుంది. సాయంత్రం 3 గంటలకు జరిగే బహిరంగ సభకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు ముఖ్య అతిథు లుగా హాజరై ప్రసంగిస్తారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు భారీగా తరలిరానున్నారు. ఇప్పటికే పార్టీ శాఖలు, యూనియన్లు బహిరంగ సభకు వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.



26-28 తేదీల్లో ప్రతినిధుల సభలు

ఈ నెల 26-28 తేదీలలో స్థానిక గోకుల్ గార్డెన్‌లో కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్, కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ప్రతినిధుల సభలు జరగనున్నాయి. ప్రతినిధుల మహాసభలను సభను పార్టీ జాతీయ కార్యదర్శి ప్రకాశ్ కరత్ ప్రారంభించనున్నారు. మహాసభల పరిశీలకులుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బీవీ రాఘవులు మూడు రోజుల పాటు హాజర వుతా రు. ఇప్పటికే గోకుల్ గార్డెన్‌ను సుందరంగా తీర్చిదిద్దబడింది. ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ భారీ ఆర్చ్‌ని ఏర్పాటు చేశారు. మహాసభ ప్రాంగణంలో మీడియా పాయింట్, మెడికల్ క్యాంప్, పుస్తక ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రతినిధులు, నాయకులకు భోజన వసతి ప్రత్యేక కౌంటర్లు పెట్టారు. వివిధ విభాగాల్లో పని చేసేందుక ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన వాలంటీర్స్ సేవలందించనున్నారు.

ఎటు చూసినా ఎరుపు మయం

సంగారెడ్డి పట్టణ పుర వీధులతో పాటు లింగంపల్లి చౌరస్తా నుంచి జహీరాబాద్ వరకు ఎటు చూసి నా ఎరుపుమయంగా మారింది. భారీ హోర్డింగ్స్, ఆర్చీలు, ఫ్లెక్సీలు, తోరణాలు, పెద్ద పెద్ద ఎర్రజెండాలతో కూడళ్లు, డివైడర్లు, జాతీయ రహదారుల వెంట భారీగా ఏర్పాటు చేశా రు. పార్టీ కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి అలంకరణ పనులు చేశారు. బహిరంగ సభా స్థలంలో భారీగా జెండా లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలు కట్టారు.వేదికపై భారీ బ్యానర్ కట్టారు.

వసతులు, ఇతర ఏర్పాట్లు

మహాసభలకు వచ్చే ప్రతినిధులు, ఆహ్వానితులు, జాతీయ, రాష్ట్ర నాయకులకు నాలుగు రోజుల పాటు ఉండేందుకు పట్టణంలోని హోటళ్లు, పంక్షన్‌హాల్స్, కార్యాలయాల్లో వసతి ఏర్పాట్లు చేశారు. ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా బెడ్స్ వేశారు. అదే విధంగా నాలుగు రోజుల పాటు ఉండే ప్రతినిధులు,నాయకులకు రుచికరమైన భోజనాలు పెట్టనున్నారు. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో వివిధ పనుల కోసం ప్రత్యేకంగా కమిటీలు వేశారు. వసతులు, భోజనాలు, బహిరంగ సభ వేదిక, ప్రతినిధుల సభల హాల్, ప్రాంగణం, ట్రాన్స్‌ఫోర్ట్, ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, మీడియా కోసం ప్రత్యేకంగా బాధ్యుల్ని ఏర్పాటు చేశారు. ఏర్పాట్లు, వసతులు, భోజనాలు ఇతర పనులన్నీ సవ్యంగా సాగేలా ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, వైస్ చైర్మెన్ జే.మల్లిఖార్జున్, కోశాధికారి బి.మల్లేశం పర్యవేక్షించారు.

మంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చౌటకూర్



పుల్కల్ మండలంలోని కోడూర్ గ్రామానికి చెందిన యూత్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని సంగారెడ్డి లోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కోడూ రు గ్రామం లోని సమస్యలను వివరించారు. గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో రెండు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లు ఉన్నా.. ఒక వాటర్ ట్యాంక్‌కు మాత్రమే నీళ్ల సప్లయి చేస్తున్నారని మంత్రికి వివరించారు. ఒక్క ట్యాంక్ నీళ్ల ఊరికి సరిపోవడం లేదని, రెండు ట్యాంక్‌ల్లో నీళ్ల నింపి గ్రామానికి అందించే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకుమంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేటను అభివృద్ధి పథంలో నడిపిస్తా



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. టీయూఎంఐడీసీ ద్వారా రూ.2.85లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ.. పేట పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీర్ మాట్లాడుతూ.. పట్టణం లోని స్థానిక బసవేశ్వర విగ్రహం నుండి ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు రూ.30 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనుల ను, గురునగర్ కాలనీ ఎమ్మెల్యే చౌరస్తా నుంచి ఎల్లమ్మ కుంట వరకు రూ.48.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పను లకు శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మెన్ చింతా గోపాల్, కౌన్సిలర్‌లు చౌదరి ప్రకాష్, ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ఆకుల శివ, శ్రీనివాస్, సాతాని లలిత శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య, నాయకులు మోబిన్, వాదోని రాజు, సత్యం గౌడ్,కామిల్, జబ్బర్, అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పెడుతున్నా.. పథకాలు రావట్లేదని

సెల్‌టవర్ ఎక్కడానికి యువకుడి యత్నం

అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-కంది



ఇప్పటికీ రెండుసార్లు దరఖాస్తులు పెట్టినా.. లబ్దిదా రుల జాబితాలో తన పేరు లేదనే బాధతో ఓ యువకుడు సెల్ టవర్ ఎక్కడానికి ప్రయత్నం చేశాడు. గమనించిన పోలీసులు అడ్డుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం చివరిరోజు గ్రా సభ నిర్వహించారు. అయితే ఇప్పటికే రెండు సార్లు ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకు న్నా లబ్దిదారుల జాబితాలో తన పేరు రాలేదని లక్ష్మీనగర్‌కి చెందిన మహమ్మద్.. పక్కనే ఉన్న సెల్ టవర్ ఎక్కడానికి ప్రయ త్నించాడు. అక్కడే ఉన్న పోలీసులు గమనించి అతన్ని అడ్డుకున్నారు.

గణతంత్ర దినోత్సవ జండా వద్ద అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి



నవతెలంగాణ-గజ్వేల్

గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ పొటో తప్పనిసరిగ పెట్టాలనిడిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరీ వేణులు కోరారు. ఈ మేరకు శుక్రవారం గజ్వేల్ ఆర్డీవో చంద్రకళకు వినపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం జనవరి 26, 1950న భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించడం దేశం గణతంత్ర దేశంగా మారడాన్ని సూచిస్తుందని ఈ రోజున భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పొటో తప్పని సరిగ పెట్టె విధంగా గజ్వేల్ డివిజన్ పరిదిలో అదేశాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,మండల అద్యక్షులు ఊశగారి చంద్రం పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించిన కళాశాల విద్యార్థినీలు

నవతెలంగాణ-గజ్వేల్



కళాశాల విద్యార్థినిలు క్షేత్ర పర్యటనలో భాగంగా కళాశాలలోని తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ టీఎస్ కెసి విభాగానికి చెందిన బిఏ. బీకాం. అండ్ బీఎస్సీ విద్యార్థినీలు హైదరాబాదులోని పోచారం ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించారు. శుక్రవారం గజ్వేల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ పర్యటనలో అక్కడ ఉన్న ట్రైనర్లు, ఉద్యోగులతో మాట్లాడి సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ లో కెరియర్‌కు అవసరమయ్యే అంశాలు. రిక్రూట్మెంట్ ప్రాసెస్ పై అవగాహన పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ కొత్త టెక్నాలజీని నేర్చుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని కెరియర్లో ఉన్నత ప్రతిభ చూపాలని కోరారు, ఈ క్షేత్ర పర్యటనలో విద్యార్థినీల తోపాటు కేఎస్ కేసి సమన్వయకర్త డాక్టర్ జె ఉమారాణి, సమన్వయకర్త ఎం. ఎం. లక్ష్మి, అధ్యాపకులు సరోజన, ఫుల్ టైం మెంటర్ సందీప్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లం సుమతి



నవతెలంగాణ-గజ్వేల్

ఇంటి పెద్దను కోల్పోవడం బాధాకరమని గజ్వేల్ మండలం కొలుగూరు మాజీ సర్పంచ్ మల్లం రాజు సుమతి అన్నారు. శుక్రవారం కొలుగూరు గ్రామ మాజీ సర్పంచ్ చెప్పాలరామయ్య చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఆమె వెంట మల్లేశం గౌడ్, సత్తా గౌడు, నరసింహులు గౌడ్, పుల్లయ్య, భైరయ్య, బాగిరెడ్డి, జనార్ధన్, గొడుగు మల్లయ్య, లచ్చపతి, తదితరులున్నారు.

తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ ఓల్డ్ కప్ క్రికెట్ టోర్నీ విజయవంతం చేయాలని సీనియర్ బీజేపీ నాయకుడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారం గురువారెడ్డి కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ క్రికెట్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 26 నుండి స్థానిక ఐఓసీ గ్రౌండ్స్ లో సిద్దిపేట జిల్లా స్థాయి తెలంగాణ గోల్డ్ కప్ 2025' క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 20 జట్లు నాలుగు గ్రూపులుగా లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలలో తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు రూ. 50వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.25 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ హరిప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు కుడిక్యాల రాములు, నత్తి శివ కుమార్,గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్, గజ్వేల్ మండలం బీజేపీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హింసాత్మక ఘటనలను ఉపేక్షించది లేదు

- హైదరాబాద్ మల్టిజోన్-2 ఐజీ సత్యనారాయణ
- పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి నేపథ్యంలో ఐజీ పర్యటన
- దాడికి పాల్పడిన 43 మందిని గుర్తించి కేసు నమోదు

నవతెలంగాణ-పటాన్‌చెరు



అప్రజాస్వామిక పద్దతిలో జరిగే ఎలాంటి హింసాత్మక సంఘటనలను ఉపేక్షించేది లేదని, అలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ మల్టిజోన్ 2 ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో గత మూడు రోజులుగా జరుగు తున్న రాజకీయ పరిణామాలు.. పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి నేపథ్యంలో ఐజీ సత్యనారాయణ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. శుక్రవారం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఐజీ.. గురువారం జరిగిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన దాడికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రూపేష్, డీఎస్పీ రవీందర్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన 43 మందిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ మల్టీజోన్ 2లో గద్వాల, పటాన్‌చెరు మినహా ప్రజాపాలన గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయన్నారు. పటాన్‌చెరు నియోజ కవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య జరిగిన సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన సంఘ టనకు సంబంధించి అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు జరిగిన అన్ని పరిణామాలు తమ నియంత్రణలో ఉన్నాయప్పారు. క్యాంప్ కార్యాలయం వద్ద ఘటన జరగటం వెనుక ఉన్న శక్తులను గుర్తిస్తామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, క్రైమ్ సీఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ నాణ్యతపై ఇబ్బందులుండవు

- టీజీ ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ కామేష్

నవతెలంగాణ-జోగిపేట



వేసవిలో కరెంట్ నాణ్యతపై ఇబ్బందులు ఉండవు అని టీజీ ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ అట్లూరి కామేష్ అన్నారు. శుక్రవారం అందోల్ డివిజన్‌లో వేసవి ప్రారంభానికి ముందే మౌలిక సదుపాయాలు బాగా పనిచేసేలా చూసుకోవాలని, నాణ్యతపై రాజీ పడకుండా పనులను వేగవంతం చేయాలని చేపడుతున్న ప్రణాళికలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీజీ ఎస్పీడీసీఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలకు అనుగుణంగా, వేసవి, రబీ సీజన్‌లో విద్యుత్ డిమాండ్‌లో అంచనా వేసిన పెరుగుదలను పరిష్కరించడానికి సంగారెడ్డి జిల్లాలో ఒక పటిష్టమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారన్నారు. గరిష్ట డిమాండ్ సీజన్లలో వినియోగదారులకు నిరంతరాయంగా, నమ్మదగిన విద్యుత్ సరఫరాను అందించడంలో ముందుండాల న్నారు. వేసవి భారాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి మౌలిక సదుపాయాల సంసిద్ధతను నిర్ధారిస్తూ, ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆయన వెంట సంగారెడ్డి సూపరింటెండింగ్ ఇంజనీర్ ఐ. శ్రీనాథ్ జోగిపేట డివిజనల్ ఇంజనీర్ జి. శ్రీనివాస్‌లు ఉన్నారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ రాజీనామా చేయాలి

గ్రామసభలు కాంగ్రెస్ ఎన్నికల స్టంట్

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట



రుణమాఫీ విషయంలో నిజాలు ఒప్పుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ అబద్దాల ప్రభుత్వానికి రాజీనామా చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. స్థానిక లక్ష్మీనరసింహ ఫంక్షన్‌హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాస్తవాలు అంగీకరిం చారన్నారు. రుణమాఫీ అందరికి జరగలేదని కొన్ని నెలలుగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నా.. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో పాటు మంత్రులు అబద్దలతో ప్రజలను నమ్మించారన్నారు. అబద్దాలతో ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్న వారికి బుద్ధి చెప్పాలంటే మంత్రి దామోదర్ రాజనర్సింహ రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని నమ్మకంతో ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామసభలు ప్రజలకు ఉపయోగపడేలా లేవని విమర్శించారు. లబ్ధిదారుల లిస్టులు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైతే ఇప్పటివరకు లబ్ది పొందలేక అర్హులై ఉన్నారో వారికి మాత్రమే పథకాలు అందే విధంగా అధికారులు ప్రయత్నం చేయకపోతే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు. ప్రజల ఆకాంక్షలు ఆవేదనను అర్థం చేసుకోకుండా పేద ప్రజలకు ద్రోహం చేయడంలో భాగస్వాములైతే అధికారులను కూడా ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. గ్రామసభల్లో ఎక్కడ కూడా ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు పెద్దపీట వేస్తున్నారని విమరిస్తంచారు. గ్రామసభలు కాంగ్రెస్ ఎన్నికల అసిస్టెంట్ మాత్రమేనని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డిబి. నాగభూషణం, ఆందోల్, పార్టీ మునిపల్లి మండలాధ్యక్షులు లక్షికాంత్ రెడ్డి, ముద్దాయి పేట విజయ్ కుమార్, జిల్లా నాయకులు జగన్మోహన్ రెడ్డి, మండల నాయకులు చాపల వెంకటేశం, మాణిక్ రెడ్డి, వీరేశం, అనిల్ రెడ్డి, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, ఉప నాగరాజు, నాయి కోటి అశోక్, మొగులయ్య, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నవతెలంగాణ- గజ్వేల్



సీఎం సహాయ పేదలకు వరంగా ఉంటుందని గజ్వేలు మండలం కొలూగురు మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పురం ఆంజనేయులుకు. రూ 22వేలు, గొడుగు పద్మకు రూ 19,500, మల్లం మంగమ్మకు. రూ 9వేలు, చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్, హరీశ్ రావు సహకారంతో సీఎం సహాయ చెక్కులను పంపిణీ చేస్తున్నమ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, పార్టీ నాయకులు నరేష్ గౌడ్, ఆంజనే యులు, ప్రభాకర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తాం

- ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్
- రూ.13.5 కోట్లతో మంచినీటి పథకం శంకుస్థాపన

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలో అమృత్ 2.0 పథకం ద్వారా స్వచ్ఛమైన మంచినీరు అందించడానికి రూ. 13 కోట్ల 50 లక్షలతో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమృత్ 2.0 పథకం ద్వారా మంచినీటి సరఫరా చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తామ న్నారు. మంచినీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రజలకు కనీస సౌకర్యం మంచినీరు అందించడంలో విఫలమయ్యారన్నారు. మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లలో కమిషన్లు దండుకున్నారన్నారు. ఎక్కడ కూడా సరిగా నీరు అందించకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కొన్ని గ్రామాల్లో, తాండాల్లో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నీటి సమస్య ఉందన్నారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ఏ గ్రామంలో కూడా నీటి సమస్యలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి తాగునీటినీ అందిసామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ జఢ్జీవన్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్ జవాన్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.2.38 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డి పేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, దయారా పరిధిలో రెండు కోట్ల 38 లక్షల అంచనా వ్యయంతో చేపటనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పటేల్‌గూడ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ నుంచి మంచి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వాము లను చేస్తున్నామన్నారు. విలీన గ్రామాల పరిధిలో ఏర్పాటు అవుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, జలమండలి జీఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మాజీ సర్పంచులు నితీశా శ్రీకాంత్, కృష్ణ, రాజు, భాస్కర్ గౌడ్, మల్లేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

- విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- ప్రముఖ సినీనటి గీతా భాస్కర్
- పుస్తకాలు విలువైన జ్ఞానాన్ని అందిస్తాయి
- విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల సీఈఓ శ్రావణ్
- ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ప్రముఖ సినీ నటులు డైరెక్టర్ తరుణ్ భాస్కర్ అమ్మ, ప్రముఖ సినీనటి గీతా భాస్కర్ అన్నారు. పటాన్ చెరు మండలం చిన్నక ంజర్ల గ్రామ పరిధిలోని విజ్ఞాన్ విద్యాలయంలో గురువారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అతిథిగా ప్రముఖ సినీ నటి గీతా భాస్కర్, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రావణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గీతా భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రేమ ఆప్యాయతలు పంచాలన్నారు. చరవాణికి దూరంగా ఉండాల ని, అలాగే బయటి ఆహార పదార్థాలకు దూరంగా ఉంటూ, ఇంట్లోనే తయారు చేసిన బోజనాలను తినాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి వ్యాయామం, యోగ లాంటివి చేయాలన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, దానిని గుర్తించి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. తను చూసిన అన్ని విజ్ఞాన్ శాఖలలో విశాలమైన ప్రాంగణం, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రావణ్ మాట్లాడుతూ.. వివిధ రకాలైన ఆన్ లైన్ గేమ్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. పుస్తకాలలో ఎంతో పరిజ్ఞానం ఉంటుందని, మనకు విలువైన జ్ఞానాన్ని అందిస్తాయన్నారు. తల్లిదండ్రులతో ఎక్కువ సేపు గడపాలని, ప్రేమగా మాట్లాడాలని కోరారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, వైజ్ఞానిక రంగాలలో రాణిస్తున్నట్లు చెప్పారు. మొదటిసారి పటాన్ చెరు విజ్ఞాని విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాన్ని తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. విజ్ఞాన్ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యుత్ కాంతులతో చూడ చక్కగా తీర్చిదిద్దారు. అదేవిధంగా విద్యార్థుల డాన్సులు, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ధ్రువపత్రాల తోపాటు, మెమొంటోస్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విషయ కో ఆర్డినేటర్ మౌనిక, నిజాంపేట వైస్ ప్రిన్సిపాల్ పద్మ సాంఘిక శాస్త్ర కో ఆర్డినేటర్ మైకేల్, విజ్ఞాన్ విద్యాలయ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ 50 ఏండ్లు పూర్తి చేసుకొని గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా.. ఏఐఓసీడీ అధ్యక్షులు జగన్నాథ్ షిండే 75వ జన్మదినం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కెమిస్ట్స్‌లు, వారి మిత్రబృందం పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అథితులుగా జిల్లా అధ్యక్షులు ఊర్న కృష్ణయ్య, కార్యదర్శి వై. రమేష్, కోశాధికారి అనుముల సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు కె.దశరథ, కార్యదర్శి శశికాంత్ చెందన్, కోశాధికారి కె. కృష్ణ, పట్టణ కెమిస్ట్స్ జ్ఞానేశ్వర్, కృష్ణ యాదవ్, చంద్రమోహన్, జి.రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసిన రక్తదాతలకు కెమిస్ట్స్ సోదరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-సదాశివపేట



పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. సదాశివపేట పురపాలకలోని 4, 16 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని.. ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. గత ప్రభుత్వం పథకాల పేరుతో కాలయాపన చేసిందని ఆరోపించారు. ప్రజాపాలనలో అధికారులు నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఏఎంసీ చైర్మెన్ సడాకుల కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజుగౌడ్, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, నాయకులు చిరు,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్‌ఆర్ట్స్‌లో సంగారెడ్డి వాసులకు అత్యుత్తమ పురస్కారం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో అత్యుత్తమ పురస్కారాలు దక్కాయి. హైదరాబాద్ బిర్లా మందిర్ సైన్స్ మ్యూజియంలో కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్‌ఆర్ట్స్ పురస్కారాలను సంగారెడ్డికి చెందిన ఎం.రిత్విక్, ఎం.విశ్వేశ్వర్‌లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి, 14 ఇతర దేశాల నుంచి మార్షల్‌ఆర్ట్స్‌కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇంతటి ఉత్తమ పురస్కారాలు తమ విద్యార్థులకు దక్కినందుకుగాను శిక్షకుడు పోచయ్య, తల్లిదండ్రులు క్రీడాకారులను అభినందించారు.

విస్డం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

విస్డం రైసింగ్ ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లోని రోగులకు మరియు గర్భిణీ స్త్రీలకు విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం పండ్ల పంపిణీ చేసారు. 'నిన్నువలే నీ పొరుగు వారినీ ప్రేమించాలి' అనే దృక్పథంతోఈ విస్డం ఫౌండేషన్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యెల్లెష, కె.శ్రీనివాస్, పి. శ్రీనివాస్, అరవిందరావు, సుభాష్, ఆర్. సురేందర్, నర్సింలు, అరుణ్, ప్రేమ్ కుమార్, కె. రాజు, సత్యానందం, విష్ణు, దివాకర్, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కుంభమేళాలో జహీరాబాద్ వ్యాపారవేత్తల అన్నదానం

నవతెలంగాణ-జహీరాబాద్



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరుగుతున్న కుంభమేళ కార్యక్రమంలో జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యాపారులు అన్నదాన శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజు ఏర్పాటుచేసిన శిబిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఉత్తర ప్రదేశ్ డీజీపీ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం జహీరాబాద్‌లోని వ్యాపారవేత్తలు అందరూ కలిసి నిర్వహిస్తున్నారు. 25 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి వచ్చిన భక్తులకు కావాల్సిన సౌకర్యాలను కూడా సమకూరుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, అల్లాడి నాగ రేఖ, ఎన్ఆర్ వెంకటేశం, కల్వ శేఖర్, కొబాజీ లింగం ,విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అర్హులకా.. కాంగ్రెస్ వాళ్లకేనా?



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలో గ్రామసభలు నిర్వహించిన ప్రతీచోట అధికారులను స్థానిక ప్రజలు నిలదీస్తూనే ఉన్నారు. మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసభసగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా గ్రామస్తులు వారి సమస్యలపై ఆర్డీవోను సైతం నీలదీశారు. అనంతరం సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులకు మాత్రమే అందుతాయని.. అనర్హులకు ఎట్టి పరిస్థితిలో ఇవ్వబోమన్నారు. గ్రామాల్లో అనర్హులకు ప్రభుత్వ పథకాలు మంజూరు ఐతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పేరు లేని వారు ఎవరూ నిరాశ పడొద్దని.. ఇక్కడ ప్రత్యేకమైన అప్లికేషన్ స్టాండ్‌లో అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ ఆశజ్యోతి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఎంపీడీవో హరినందన్ రావు, రాయికోడ్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సతీష్ పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి



గ్రామీణ ప్రాంత పాఠశాలల బలోపేతానికి వోక్సన్ యూనివర్సిటీ విద్యార్థులు చేయూత అందించడం ప్రశంసనీయమని మగ్దుంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య అన్నారు. కంకోలు వద్ద గల వోక్సన్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు బ్యాగులు, నీటి సీసాలు, రాత పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చేయూతనిచ్చి, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వోక్సన్ యూనివర్సిటీ డిజిటల్ ప్రతినిధులు జయరాజ్, జ్యోత్స్న, అనుబంధ ప్రతినిధులు ప్రణీత,సంజన, కృతిక,జాన్వి, ఉత్సవ్, ఉద్ధవ్ అగర్వాల్, అలేయ, స్థానిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాలిక దినోత్సవ అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలం అన్నారం గ్రామపరిధిలో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఇటుక బట్టీ కార్మికుల పిల్లలకు బాలిక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యువజన సంఘాల ప్రతినిధి మంద భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. బాలికల ప్రాముఖ్యతను చిన్నారుల కు వివరించి అవగాహన కల్పించారు. ఇటుక బట్టీల్లో ఏర్పాటు చేసిన పాఠశాలల్లో వివిధ రాష్ట్రాల పిల్లల విద్యను బోధించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఆ పాఠశాలల్లో చిన్నారులు చదువుకొని దేశ భవిష్యత్తును కాపాడుకుంటూ అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది ప్రతాప్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు వడ్డే ఎల్లయ్య, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, హెచ్ఎం రతన్ కిషోర్, సీఆర్పీ మురళి, ఐదే ఎట్ అక్షన్ ఆర్గనైజేషన్ వారి విద్యా వాలంటీర్లు నాయక్ దుర్యోధన్, జన చైతన్య కళా సంస్థ కళాకారులు రొయ్యపల్లి రవి, జీవన్ కుమార్, సంగం సభ్యులు నవీన్ సాగర్, విష్ణువర్ధన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో యథేచ్ఛగా మట్టి తరలింపు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 79లో గల బైరవకుంట, చిన్నకుంటల్లో నుంచి రాత్రి వేళల్లో యథేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు జరుగుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాజిపల్లి, గడ్డపోతారం పరిశ్రమల్లోకి, గాగిల్లాపూర్, గండి మైసమ్మ ప్రాంతాలకు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. దాదాపు మూడు ఎకరాల్లో 30 అడుగుల లోతులతో మట్టి తీసినా.. అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని మండిపడుతున్నారు. ఇదే విషయమై గురువారం గడ్డపోతారంలో జరిగిన గ్రామసభలో కాంగ్రెస్ నాయకుడు నారా బోయిన శ్రీనివాస్ సైతం సభ దృష్టికి తెచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టిని తరలిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

పలుచోట్ల కొనసాగిన నిలదీతలు















నవతెలంగాణ-న్యాల్‌కల్

రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బసంతపూర్‌లో చివరిరోజు శుక్రవారం గ్రామసభ జరిగింది. అధికారులు అర్హులైన సంక్షేమ పథకాల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ భూపాల్, స్పెషల్ ఆఫీసర్లు రాజిరెడ్డి, మారుతి రాథోడ్, అయుబ్ ఖాన్, పంచాయతి కార్యదర్శి లక్ష్మి, అశ్విని, గ్రామస్తులు అబ్బాస్, రేషన్ డీలర్ జగన్నాథ్ స్వామి, తుకారం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అదేవిధంగా కల్‌బేమల్, వడ్డీ, శంశోల్లాపూర్, న్యాల్‌కల్ తదితర గ్రామాల్లో పథకాల అర్హుల జాబితాను ప్రజల ముందు అధికారులు చదివి వినిపించారు. అర్హులుగా ఉండి మిగిలిపోయిన వారు ప్రజాపాలన దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు అశ్విన్ పాటిల్, శివరాజ్ పాటిల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించా రు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్క పేదవాడికి ఈ పథకాన్ని రూపొందించారన్నారు. రేషన్‌కార్డులు గానీ, ఇల్లు లేని వారికి ఇండ్లు పొందేలా, ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు లబ్ధి చేకూరేలా, రైతులకు రైతు భరోసా లాంటి పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి నేరుగా ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవడానికి ఈ ప్రజాపాలన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సదాశి వపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 13వ వార్డు కౌన్సిలర్ పిలోడి విశ్వనాథం, మున్సిపల్ టి.పి. ఓ భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

చౌటుకూర్ : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఉమ్మడి పుల్కల్ మండల పీఆర్ఏఈ శశికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడ ుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లుకు 25, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 3, కొత్త రేషన్‌కార్డుల కోసం 272 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకోని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రవీణ, వీపీవో దత్తు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రామాగౌడ్, గ్రామాధ్యక్షులురమేష్, ఆగమయ్యకైసర్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని శివంపేట గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దశరథ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, మండల నాయకులు ఈశ్వర్ గౌడ్, రామస్వామి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోహీర్ : మండలంలోని సజ్జాపూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేదికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసారేషన్ కార్డుల పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపిం చారు.కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్ అడవిరెడ్డి మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : అర్హులైన వారందరూ రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో లావణ్య తెలిపారు. మల్‌చల్మా గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనూర్ : నాగలిగిద్దా, మనూర్ మండలాల పరధిలోని కారసగుత్తి, మొర్గి శిఖరఖానా తదితర గ్రామాల్లో శుక్రవారం చివరిరోజు గ్రామ సభలు నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని.. అర్హులెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష రావు, వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండలంలోని మేడికుంద గ్రామంలో ఎంపీఓ ఖాజా నజీరుద్దీన్ అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. అర్హులైన వారు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కాచూర్‌రావు, సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

జోగిపేట : అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 7,13, 18,20 వార్డుల్లో శుక్రవారం అధికారులు గ్రామ సభ లు నిర్వహించారు. ఈ సభల్లో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్‌కార్డుల లిస్టుల జాబితా వివరించారు. కొత్త దరఖా స్తు ల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్ సురేందర్ గౌడ్, రంగా సురేష్, చందర్ నాయక్, సుల్తానా పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేటలోని 16వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, మళ్లీ ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం హాస్యాస్పదమన్నారు. రైతుబంధు ఇవ్వకుండా మోసం చేస్తూ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 2500 ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని మండిపడ్డారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్ ,విద్యాసాగర్ రెడ్డి, ఆకుల శివ, శ్రీనివాస్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోడూరి అంజయ్య కలీం పటేల్, మున్సిపల్ ఏఈ రాజేష్, ఏపి ఓ భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

ఎస్పీ చెన్నూరి రూపేష్

నాగలిగిద్ద నూతన పోలీస్ అవుట్ పోస్ట్ భవనం ప్రారంభం

హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్, మనూర్



ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. నాగలిగిద్ద మండలంలోని మొర్గి చౌరస్తాలో నూతన పోలీస్ ఔట్ పోస్టు భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షట్కార్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నాగల్‌గిద్ద పోలీస్‌స్టేషన్‌కు పక్కా/సొంత భవనం లేక రెంటెడ్ బిల్డింగ్‌లో అరకొర వసతులతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని.. ఈ సమస్యను అధిగమించ డానికి నూతన ఔట్‌పోస్ట్‌ను నిర్మించినట్టు చెప్పారు. .నాగలిగిద్ద పోలీసు స్టేషన్ మంజూరు అయ్యేవరకు ఈ అవుట్ పోస్ట్‌లో స్టేషన్ రన్ అవుతుందన్నారు. సిబ్బందికి సరైయన వసతులు కలిపించినప్పుడే పోలీసింగ్ పటిష్టంగా ఉంటుందని, అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నారు. అందుకు నాగలిగిద్ద అవుట్ పోస్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బీదర్-కర్ణాటక, నాందేడ్-మహారాష్ట్ర రోడ్లను కలుపుతూ వెళ్లే ఈ కూడలిలో నిరంతరం పోలీసుల కదలికల వలనే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడు తూ.. గతేడాది జరిగిన పోలీసు నియామకాల్లో నారాయణఖేడ్ యువత అధిక శాతం పోలీసు ఉద్యోగాలలో భర్తీ కావడం జరిగిందన్నారు. వేసవి సెలవుల్లో నారాయణఖేడ్ యువతకు శారీరకధారు ధ్య పరీక్షలపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల రవాణాకు తావులేదని ఎలాంటి అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన వెంటనే జిల్లా ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777కు సమాచారం అందించాలని సుచించారు.

అనంతరం ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఎంపీ సురేష్ సెట్కార్‌లు మాట్లాడుతూ.. నాగలిగిద్ద పోలీసు అవుట్ పోస్ట్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, నాగల్ గిద్ద నూతన పోలీసు స్టేషన్ భవన నిర్మించడానికి కూడా కృషి చేస్తామన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. బెటాలియన్ ఏర్పాటు కావాల్సిన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసు శాఖకు నియోజకవర్గం తరుపున అన్ని రకాల సహాయకరంగా ఉంటాం అని అన్నారు.ఇదే తరహాలో కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా పోలీసు అవుట్‌పోస్ట్‌ను నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఓటమి విజయానికి తొలిమెట్టు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ క్యాంపస్ ప్లేస్‌మెంట్
- టెక్ మహేంద్రకు సెలెక్ట్ అయిన 26 మంది విద్యార్థులు

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్యార్థి దశనుండే మానసిక ధైర్యం పెంపొందించుకోవాలని.. ప్రతీ ఓటమి విజయానికి తొలిమెట్టు లాంటిదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన క్యాంపస్ ప్లేస్మెంట్స్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరులో నిరుపేద మధ్యతరగతి ప్రజల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడంలో భాగంగా కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదగ్గ పరిణామం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా జస్ట్ డయల్,. పేటీఎం, టెక్ మహీంద్రా సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలో డిగ్రీ కళాశాలకు చెందిన 26 మంది విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించారు. మీరందరికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ధ్రువ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రవీణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్ల పైనే ప్రయాణికుల జీవితాలు

జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చాలి

నవతెలంగాణ-జహీరాబాద్



బస్సుల్లోని ప్రయాణికులందరి జీవితాలు డ్రైవర్లపైనే ఆధారాపడి ఉంటాయని.. కాబట్టి జాగ్రత్తగా వాహనాలను నడపి గమ్యస్థానాలకు చేర్చాలని ఎంవి ఐ వెంకటయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జహీరాబాద్ డిపోలో శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జహీరాబాద్ ఎస్సై కాశీనాథ్‌తో కలిసి పాల్గొన్నారు. జహీరాబాద్ డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా జహీరాబాద్ డిపో సిబ్బందితో ర్యాలీ తీశారు. డ్రైవర్లకు, కండక్టర్లకు వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహించి.. వారికి బహుమతులు ప్రదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ సూపర్వైజర్ తిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

వాడివేడీగా ముగిసిన గ్రామసభలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

డప్పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు రవీందర్‌తో కలిసి హాజరయ్యారు. కాగా లబ్దిదారుల జాబితాలో పేర్లు లేవని.. ప్రతీపేద వారికి పథకాలు వర్తింపజే యాలని పలువురు నిలదీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి అందేందుకు అధికారులు సహకరించాలని కోరారు. స్పష్టంగా పథకాల గురించి జాబితా తెలపాలని డిమాండ్ చేశారు. పంట నష్టం, రుణమాఫీ పూర్తిస్థాయిలో రైతు లకు కాలేదని ఎందుకనో సమాధానం చెప్పాలని ప్రత్యేక అధికారి, సెక్రెటరీని గ్రామ నాయకులు రవికుమార్, శివరాజ్, పలువురు రైతులు ప్రశ్నించారు. గ్రామసభలో సాగుకు యోగ్యం కానీ భూములు లేదని అధికారులు గుర్తించారు. రైతుభరోసా అందరికీ వర్తిస్తుందని అధికారులు చెప్పారు. హద్నూర్ పోలీసులు పటిష్ట భద్రతతో గ్రామసభ జరిగింది. అర్హుల జాబితా పేర్లు చదివి వినిపించేందుకు రెండు గంటల పాటు కొనసాగింది. ఫార్మా భూములకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అని గ్రామసభలో అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, అధికారులు డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో ఎంపీఓ, వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ మారుతి యాదవ్‌తదితరులున్నారు.

మున్సిపల్ కార్మికులకు సన్మానం..

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ తన నివాసంలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను శుక్రవారం సన్మానించారు. ప్రజలకు సేవ చేసి.. పురపాలికను పరిశుభ్రపరచడంలో ముందు వరుసలో ఉండే కార్మికులను సన్మానించి దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తదితరు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SPL. OFFENCES FOR PROHI & EXCISE COURT CUM-ADDL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S. No. 20 OF 2025

Between:
Smt. Jyothi Kadarapu & another ...Plaintiffs
AND
The Hon'ble Tahsildar, R.C. Puram & All Concern. ...Defendants

To,
1. The Hon'ble Tahsildar Ramchandrapuram Mandal Ramchandrapuram Town, Sangareddy District Telangana State-502 032
2. All concern

Take notice that the plaintiffs filed the above suit for declare the plaintiffs as legal heirs of deceased Muthyala Ramesh @ M. Ramesh against the Hon'ble Tahsildar, R.C.Puram Mandal and all concern before the said Hon'ble Court. The case is posted on 04-02-2025 for yours & all concern appearance before the said court on the said date at 10:30 A.M personally or through your advocate, if you failed any objection, claim, appear on the said date and time before the said court, the case will be decided as per law.
Hence this notice.

(BY ORDER OF THE COURT)
K. SURENDER
Advocate
R.C.Puram,
Sangareddy District
Cell: 9912058391.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL JUNIOR CIVIL JUDGE SANGA REDDY DISTRICT : AT: SANGAREDDY
I.A.NO. 465 OF 2024
And
I.A.NO. 466 OF 2024
in
O.S.NO. 1016 OF 2021

Between:
Smt.Garela Narsamma ....Petitioner/Plaintiff
And
Gurgula Mallesh & Ors ....Respondents/Defendants

To,
R3. Smt.Begari Bhagyammaa, W/o late Sangaiah @ Sameul, Aged 65 years, Occ. Agriculture, R/o.H.no.5-54, Nandikandi Village, Sadasivapet Mandal, Sangareddy District.

The above named petitioner/Plaintiff filed final decree petitions in partition suit I.A.No. 465 of 2024 And I.A.No. 466 of 2024 in O.S.No. 1016 of 2021 against you before 1st ADDL JUNIOR CIVIL JUDGE SANGA REDDY DISTRICT: AT: SANGAREDDY, you are evading service of notices as such this substituted service of notices ordered against you by the Hon'ble court, I.A.s are posted on 11-02-2025. Hence you are hereby informed to appear before the said court on 11-02-2025 without fail. Hence this notice.

B. Baliah
Advocate
H.No.4-11-508/9,
MIG Phase -II, R.G. Road,
VIKARABAD -501 101
Cell : 98663 35084

PUBLIC NOTICE

Notice is given on behalf of My client SRI.MALLIPEDDI SREEDHAR, S/o.Sri.Mallepeddi Nageswara Rao, Aged 52 years, Occ: Business, R/o.7-1-414/47, Plot No.50, Apt 301, Srinivas Colony East, Behind of Nagarjuna School, S R Nagar, Hyderabad-500038, Telangana State have decided to purchase the schedule property. From Sri. Tanguturu Rakesh Reddy Therefore any person(s) having any claim in respect of the above referred property or part thereof by way of sale, exchange, mortgage, charge, gift, maintenance, inheritance, possession, lease, tenancy, sub tenancy, lien, hypothecation, transfer of title or beneficial interest under any Agreement or other disposition or under any decree..etc howsoever, are hereby requested to make the same known in writing together with supporting document to the undersigned office within a period of 14 days of the publication hereof failing which the claim of such persons will deemed to have been waived and/or abandoned.

SCHEDULE A PROPERTY

All that the Undivided and Unspecified Open Land of 1210 Sq Yards from the Schedule B Property in Survey No's. 140/1, 140/3/2 situated at Velemela Revenue Village, under the municipal limits of Tellapur, Ramachandrapuram Mandal, Sanga Reddy District, Telangana State, and bounded by: NORTH : Land in Sy. No. 140 Part. SOUTH : Land in Sy. No.40 Part. EAST Land in Sy. No. 138. WEST: Land belongs to Others.

SCHEDULE B PROPERTY

All that the Open Land of an extent of 7562 Sq. Yards, in Sy. No's. 140/1, 140/3/2 situated at Velemela Revenue Village, under the municipal limits of Tellapur, Ramachandra puram Mandal, Sanga Reddy District, Telangana State, and bounded by: NORTH : Land in Sy. No. 140 Part. SOUTH : EAST Land in Sy. No. 138. WEST Land in Sy. No.40 Part. Land belongs to Others.

M.SHIVA SHANKAR REDDY
ADVOCATE
H.No.4-38-54/1, 1st Floor, Road No. 16, Hanuman Nagar, Jagathgirigutta Hyderabad-37,
Ph: 9581591473

ఆడపిల్లలపై ఎలాంటి వివక్షతను చూపొద్దు



- సీడీపీఓ హేమభార్గవి

నవతెలంగాణ-శివ్వంపేట

సమాజానికి, ఇంటికి వెలుగునిచ్చే ఆడపిల్లలపై ఎవ్వరు కూడ ఎలాంటి వివక్షతను చూపొద్దని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమభార్గవి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్షత లేని నవ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆడపిల్ల మనకు భారం కాదని, ఆడపిల్లలే మనకు బ్రతుకు అని ఆమె సూచించారు. పాఠశాలో భారతదేశం చిత్రపటం అందులో ఆడపిల్లల శక్తిని తెలుపుతూ ఆడపిల్లల్ని పుట్టానిద్దాం.. వారికి భద్రతనిచ్చి, మంచి స్వేచ్ఛ జీవితాన్నిద్దాం అనే సూక్తులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. బేటీ బచావో, బేటీ పడావో అంశంపై ప్రసంగం, నాటిక, పాటలు పాడిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైసర్ సంతోష, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-పాపన్నపేట

జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విశ్వనాథ్, రజిత, లక్ష్మి ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటింగ్‌లో ఎలా పాల్గొనాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్ స్లిప్పు లతో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 480 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని, ఎన్నికల సమయంలో ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం నాగరాజు, అంజాగౌడ్, ప్రవీణ్ కుమార్ యాదయ్య, రియాజ్, అనిల్, నింగప్ప పాల్గొన్నారు.

కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకునే జాతీయ బాలికా దినోత్సవం శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. 2008లో ప్రారంభమైన ఈ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కళాశాల మహిళ సాధికారత విభాగం పక్షానగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ బాలికల భద్రత, విద్య, ఆహారం, ఆత్మరక్షణ, హక్కులు ఆరోగ్యం, సామాజిక ఎదుగుదల, గౌరవము మొదలైన అంశాల పట్ల విద్యార్థులకి అవగాహన కలిగించారు. అంతేకాకుండా బాలికలు సమాజంలో ఎదుర్కొంటున్న సాంఘిక వివక్ష ఏ విధంగా ఎదుర్కొని తమ ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ అరుంధతి, నిదర్శిని, సంధ్యా శ్రీ, దీప్తి, నాగరాణి, హబీబున్నిస, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ కాలమాని ఆవిష్కరణ

- మండల విద్యాధికారి కరికల యాదగిరి

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ఎస్టియు కాలమానిని మండల విద్యాధికారి యాదగిరి సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ సంఘ సభ్యులు మాట్లాడారు. పాఠశాల బలోపేతం కోసం విద్యా పరిరక్షణ కోసం ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని, మండల విద్యాధికారి యాదగిరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శులు జైరుద్దీన్, జిల్లా బాధ్యులు రమేష్ గౌడ్, చంద్రం, వసంత్, మధుసూదన్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశుసంపద ఆరోగ్యం కోసమే వైద్య శిబిరాలు



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో పాడి, పశు సంపద ఆరోగ్యాన్ని కాపాడేందుకే గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు జరుగుతోందని మండల పశు వైద్యాధికారి సంధ్యారాణి అన్నారు. మండలంలోని లింగోజీగూడ గ్రామంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సహకారంతో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంలో గోపాలమిత్ర సూపర్ వైసర్ మన్నెగల్ల సత్యనారాయణతో ఆమె పాల్గొన్నారు. పశువులకు, ఆవులు, దూడలకు ఉచితంగా నట్టల మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరంలో గ్రామంలోని 65 గేదెలు, ఆవులకు చూడి పరీక్షలు, 10 గేదెలలో ఉచిత కృత్రిమ గర్భధారణలు, 35 దూడలకు సంబంధించి నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినదని ఆమె అన్నారు. పశుసంపదను కాపాడుకోవడం కోసం గ్రామలలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరికొన్ని ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. గోపాలమిత్ర ప్రకాష్, రైతులు, పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మెన్



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పోతులబోగూడ గ్రామానికి శివ్వంపేట పీఏసీఎస్ చైర్మెన్ కొంతాన్‌పల్లికి చెందిన చింతల వెంకట్రాంరెడ్డి తన స్వంతంగా రూ.15 వేలతో ఎల్ఈడీ లైట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సంపాదనలో కొంత సామాజిక కార్యక్రమాలకు సాయంగా అందజేశారు. బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తూనే గ్రామానికి ఎదడిగిన కాదనకుండా గ్రామ అవసరాల కోసం ఎల్ఈడీ లైట్లను అందించిన చైర్మన్‌కు పోతులబోగూడ గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు మంద ప్రవీణ్ అన్నారు. మండలంలోని కొంతాన్ పల్లి జెడ్పీ స్కూల్, ప్రైమరి స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీల నిర్వహణ కోసం వెంకట్రాంరెడ్డి తన స్వంతంగా రూ.6 వేల సహకారాన్ని శుక్రవారం అందజేశారు.

బైక్ స్కిడ్ అయ్ పడ్డ యువకులు



నవతెలంగాణ-నిజాంపేట

నస్కల్ రోడ్డు కంకర పోసి మధ్యలో విడిచిపెట్టడంతో ప్రతిరోజు ఏదో ఒక రూపకంగా ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి పడుతున్నారు. నస్కల్ గ్రామానికి చెందిన ఎండి హబీబ్, సాకలి శ్రీనివాస్ నస్కల్ గ్రామానికి వెళుతుండగా బైకు స్కిడ్ అయి కిందపడిపోయారు. గత 13 రోజులుగా నిరాహార దీక్షలు చేసినప్పటికీ అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదు. ఈరోజు జరిగిన ఈ సంఘటన నిలువెత్తు సాక్ష్యం అని చెప్పొచ్చు. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. రెండు మూడు కోట్లు పెడితే బీటీ రోడ్డు పూర్తయితది. కానీ ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన పోయిన ప్రాణాలు తిరిగి రావు. అధికారులు స్పందించి వెంటనే బీటి రోడ్డు వేసేలా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నవాబ్ పేటలో మాజీ జెడ్పీటీసీ ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని నవాబ్ పేట గ్రామంలో అనారోగ్యంతో శర్వాని కిష్టమ్మ ఇటీవలే మరణించిది. ఈ విషయం తన సహచరుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ.5 వేల ఆర్థిక సాయం నాయకులు బాలకుంద ఇంద్రేష్ ద్వారా శుక్రవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా మరింత అండగా ఉంటానన్నారు. గ్రామంలో ఎంతో మంది బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఆయనకు నవాబ్ పేట గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇంద్రేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శర్వాని భాస్కర్, సత్యనారాయణ, ప్రవీణ్, పాల్గొన్నారు.

ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 25వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ నుంచి స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ర్యాలీలో జిల్లా ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఆర్డిఓలు, సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, జర్నలిస్టులు, ప్రజలు, విద్యార్థు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ర్యాలీ అనంతరం స్టేడియంలో 11 గంటలకు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడునని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

- ప్రజల కష్టాలు తీర్చే విధంగా పనిచేస్తా
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి రూ.750 కోట్ల నిధుల మంజూరుతో మెదక్ అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొచ్చేరువు తండా బిటి రోడ్డుకు శంకుస్థాపన, హవేలీ ఘనపూర్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం, శుక్లాల్ పేట్ బీటీ రోడ్డు శంకుస్థాపన, ఫరీద్ పూర్ గ్రామంలో నూతన ప్రాథమిక సహకార సొసైటీ భవన సముదాయము, ఎరువుల దుకాణం, నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడుపాయలకు అభివృద్ధి చేయకపోవడంతో కనీసం ఏడుపాయల సందర్శించిన దాఖలాలు లేవని ఆరోపించారు. మెదక్ చర్చి, ఏడుపాయలు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తీర్చే విధంగా పనిచేస్తానని ప్రజలు ఓపికతో ఉంటే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి గ్రామంలో కనబడతాయని 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలు కోసం గ్రామ సభలు నిర్వహిస్తుందని, ప్రజల సద్వినియోగం చేసుకొని ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా అధ్యక్షుడు పరుశురాం గౌడ్, మెదక్ సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఫరీద్ పూర్ సొసైటీ చైర్మన్ బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్కర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచ్ లు అక్బర్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి

- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి ప్రతి ఒక్కరు తమ ప్రాణాలను కాపాడుకోవాలని వాహనం

జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఐపిఎస్ ముఖ్య అతిధిలుగా ర్యాలీలో పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి వెల్కమ్ బోర్డు మీదుగా తిరిగి చివరకు సమీకృత కలెక్టర్ భవనం వద్ద ముగింపు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోనే సుమారుగా ఒక సంవత్సరంలో 320 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. రోజుకు ఒక్కరు చొప్పున రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. అలాగే దేశం మొత్తంలో ఒక సంవత్సరంలో 1 లక్ష 50 వేల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. రోడ్డు ప్రమాదలకు గురి ఆయీ మరణించిన వారిలో 20 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వారే ఎక్కువ ఉన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారణలో బాగస్వామ్యం కావాలన్నారు. తల్లిదండ్రులు లక్షల విలువైన బైక్‌ను కొనిస్తున్నారని, తన కుమారుడి ప్రాణాని కాపాడే హెల్మెట్‌ను మాత్రం దరించి డ్రైవింగ్ చేయాలేరాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, తమ మీద ఆధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబము రెండు పాలు అవుతుందని విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మీ కుటుంబం కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా అధానపు కలెక్టర్ నగేష్, జిల్లా రవాణాశాఖాధికారి ఆర్. వెంకట స్వామి, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సాయుదళ డీఎస్పీ రంగ నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్. సందీప్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే

- తూప్రాన్ పట్టణంలో జాతీయ జెండా వద్ద విగ్రహావిష్కరణ
- గాంధీజీ ఆశయాలు కొనసాగిద్దాం తూంకుంట నర్సారెడ్డి
- తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గారి ఆశయాలను కొనసాగిస్తామని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ పట్టణం, గాంధీనగర్‌లోని జాతీయ జెండా వద్ద శుక్రవారం ఉదయం మహాత్మా గాంధీ విగ్రహాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని అన్నారు. దేశ ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు కాబట్టి నేటికీ అందరం గాంధేయ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రామునిగారి శ్రీశైలం గౌడ్, స్వామి, అజయ్, జింక మల్లేష్, మామిండ్ల శ్రీనివాస్, నందాల శ్రీధర్, దివాన్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



నవతెలంగాణ-శివ్వంపేట : సమాజంలో ఎవరు కూడ క్షయవ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో క్షయ నియంత్రణలో భాగంగా స్థానిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం 170 మందికి ఛాతి ఎక్స్ రే తీయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ మాట్లాడుతూ క్షయగ్రస్తుల పట్ల సమాజంలో వివక్షతను చూపొద్దని ఆయన అన్నారు. టీబీ బారిన పడిన ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది సహాయంతో ప్రతి నెల ప్రత్యేక చికిత్సలు, మందులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, ఆరోగ్య విస్తరణ అధికారి, సూపర్ వైజర్లు, టీబీ జిల్లా నోడల్ అధికారి, జాతీయ నిచ్చయ అధికారులు, స్థానిక వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పులిహోర ప్యాకింగ్ మిషన్ బహుకరణ



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయానికి శుక్రవారం హైదరాబాద్, కూకట్ పల్లికి చెందిన శ్రీకాంత్ పోతేదార్ ఆయన సతీమణి, సుష్మ కుమారుడు అయాన్ సాయి, తల్లిదండ్రులు వీరభద్రయ్య పోతే దార్స, తీమణి రేణుకా అమ్మవారి అభిషేకం అలంకరణ అనంతరం పులిహోర ప్యాకింగ్ మిషన్‌ను దేవస్థానంకు బహుకరించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకుడు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

దాతల సాయంతో శక్తిపీఠం మరింత అభివృద్ధి చేస్తాం

- బగలాముఖీ ట్రస్ట్ చైర్మెన్ వెంకటేశ్వర శర్మ



నవతెలంగాణ-శివ్వంపేట

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాము ఖీ శక్తిపీఠమును దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని బగలాముఖీ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ అన్నారు. బగలాముఖీ అడ్మినిస్ట్రేటర్, గూడూరు గ్రామానికి చెందిన పెద్దగోని సూర్యం కుమార్ గౌడ్, ఉమారాణి దంపతుల కూతురు సృజని అమ్మవారి అనుగ్రహంతో అమెరికాలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటుండగా శివ్వంపేటలో నూతనంగా నిర్మితమైన బగలాముఖీ శక్తిపీఠమునకు తనవంతు సహ కారం అందించాలనే ఉద్దేశ్యంతో తన స్వంతంగా రూ.లక్షల తో శక్తిపీఠం ప్రధాన గేటును ఏర్పాటు శుక్రవారం అమ్మవారి ఉపాసకులు లక్ష్మీవెంకటేశ్వర శర్మ ప్రారంభించా రు. ఈ సందర్భంగా వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ శక్తిపీఠం నిర్మాణానికి శిలన్యాసం మొదలు నేటి ప్రధాన గేటు నిర్మాణం వరకు కూడ ఎవ్వరిని అడగకుండానే అనుకున్న ప్రతి సంకల్పం కూడ అమ్మవారి అనుగ్రహంతో పూర్తవడం సంతోషకరమని ఆయన అన్నారు. అతి చిన్న వయసులో జిన్నారం పెద్దగోని సృజని అమ్మవారికి సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని, ఆమె కుటుంబానికి అమ్మవారి అనుగ్రహం ప్రతి నిత్యం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం పెద్దగోని సూర్యం కుమార్, ఉమారాణి దంపతులు, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, రాజీపేట కిషన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ పథకాలు అందాలి

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల విషయంలో లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు సరైన సమాధానం చెప్పకుండా గ్రామ సభలో వందల పేర్లు చదువుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ 30 శాతం కూడా కాలేదని రైతులకు భారంగా మారిందన్నారు. కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు ఇవ్వడంతో అర్హత ఉన్న వారికి కూడా రేషన్ కార్డులు అందడం లేదన్నారు. ఆత్మీయ భరోసాపై ఆంక్షలు పెట్టి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి లబ్ధి చేకూరేలా అధికారులు పనిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల చనిపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్సూరెన్స్ చెక్కులను బాధిత కుటుంబాలకు బర్ల రాజు, సురేష్ నాయక్, కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామా గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, చిలుముల దుర్గారెడ్డి రాములు, శేఖర్ గుప్తా, నవీన్, అమర్ సింగ్, రాయగిరి, మాధవరెడ్డి, శేఖర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాల నమోదు ఆన్లైన్ డాటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో డాటా ఎంట్రీ కొనసాగుతోన్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్లైన్ డేటా నమోదు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అర్హులకు ఈ సంక్షేమ పథకాలను అందించేందుకు గాను సదరు దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయడం ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను ఆన్లైన్‌లో సంక్షిప్తం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం స్థానిక డైట్ కాలేజీలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, తహసీల్దార్ సింధు రేణుక, సంబంధిత అధికారులు, సిబ్బంది మహేష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ డబ్బులు రుణానికి జమచేయడమేంటి

- దొంతి యూనియన్ బ్యాంకు ముందు పింఛన్ దారుల ఆందోళన



నవతెలంగాణ-శివ్వంపేట

ఆధారం లేని వృద్ధులకు ఆసరాగా ప్రభుత్వం ప్రతి నెల నెల అందిస్తున్న ఆసరా పెన్షన్ డబ్బులు రుణ ఖాతాలలోకి జమ చేసుకోవడమెంటని పింఛన్ దారులు బ్యాంకు ముందు ఆందోళన చేపట్టిన సంఘటన దొంతి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని దొంతిలో గల యూనియన్ బ్యాంకులో గుండ్లపల్లి రైతులకు క్రాప్ లోన్ లు ఉన్నాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశే మిగలడమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ డబ్బులు క్రాప్ లోన్ కింద జామచేసుకోవడమెంటని దొంతి బ్యాంకు ముందు 126 మంది రైతులు, పెన్షన్ దారులు ఆందోళన చేపట్టి, బ్యాంకు అధికారులను నిలదీశారు. పెన్షన్ డబ్బులు మీరు జమ చేసుకుంటే మేమెట్లా బ్రతకాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మాజీ సర్పంచులు గొర్రె వెంకట్ రెడ్డి, తాటి కిష్టయ్య, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు వంచ సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, బొల్ల సదానందం, ఎల్కంటి వినోద్ కుమార్ సంఘీభావం తెలిపి, పెన్షన్ డబ్బులు తిరిగి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిములు యాదవ్, కృష్ణ, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యతో సమాజాభివృద్ధి సాధ్యం

- డబ్ల్యుఓ హైమావతి



నవతెలంగాణ-మెదక్

బాల్కు విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని డబ్ల్యుఓ హైమావతి అన్నారు. శుక్రవారం తెలంగాణ సంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల మెదక్ జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తిశాఖల సమన్వయంతో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరములు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు భారం కాదు. భవితకు సోపానం అన్నారు. బాలబాలికలను తల్లిదండ్రులు సమానత్వంతో చూడాలని తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళా ఉపాధ్యాయులు కనిపెట్టుకొని ఉంటున్నారని, అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జగదీశ్వర్, ఏసిడిపిఓ వెంకటరమణ, జిసిడిపిఓ జగదీశ్వరి , సిడబ్ల్యుసి సభ్యులు సఖి కార్డినేటర్, భరోసా కార్డినేటర్, ప్లాన్ ఇండియా టీం. మహిళా సాధికారత టీం కోఆర్డినేటర్ సంతోషి, జండా స్పెషలిస్ట్ నాగమణి కవిత, రమేష్ సంతోష్ లక్ష్మణ్, స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్స్ విద్యార్థులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాపన్నపేట

నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరికి దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు

- రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి
- ఎంఏఓ యాదగిరి



నవతెలంగాణ-నార్సింగి

రైతు భరోసా, రైతు బంధు, పథకం కోసం జనవరి 1 నుంచి కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన, అలాగే ఇదివరకు పాస్ పుస్తకం ఉండి కూడా దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. కట్ ఆఫ్ తేదీ వరకు భీం రావు పల్లి నుంచి 56, నర్సంపల్లి 5, నార్సింగి 107, వల్లూరు 12, శంఖాపూర్ 43, శేరిపల్లి 43, జప్తి శివునూర్ నుంచి 32, మండల వ్యాప్తంగా మొత్తం 298 రైతులు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన, రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోని వారు ఉన్నారని, వీరంతా జనవరి 26 లోపు స్థానిక రైతు వేదికలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు కోసం కావల్సిన పత్రాల గురించి తెలుపుతూ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, కేవైసీ పూర్తి అయిన బ్యాంకు సేవింగ్ ఖాతా పుస్తకం జీరాక్స్ కాపీలతో పాటు పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంను తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు.

పుట్టగొడుగుల తయారీపై ఉచిత శిక్షణ



నవతెలంగాణ-సిద్దిపేట

యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి పుట్ట గొడుగుల తయారీపై స్త్రీ, పురుషులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజలింగం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శిక్షణ సమయంలో ఉచిత కోర్సు మెటీరియల్, యూనిఫాం, ఉదయం టిఫిన్, రెండు సార్లు టీ, మధ్యాహ్నం, రాత్రి భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన తర్వాత సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న సిద్దిపేట గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 18 నుండి 45 సంవత్సరాలు ఉన్న పురుషులు/మహిళలు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, 3 ఫోటోలు, బ్యాంకు పాస్ బుక్, ఏదైనా చదువుకున్న ధ్రువపత్రాల జిరాక్స్ పత్రలు 26లోపు వీపంచి కళ నిలయం ప్రక్కన ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సిద్దిపేట కార్యలయంలో నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9949 88 2026 సంప్రదించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సిద్దిపేట

శనివారం | 25 జనవరి 2025 | www.navatelangana.com

గ్రామ సభలు విజయవంతం



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలను పకడ్బందీగా, పారదర్శకంగా అమలు పరిచేందుకు నిర్వహించిన. గ్రామ సభలను, మండలంలోని అన్ని గ్రామ విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ మర్కుక్ గ్రామాధ్యక్షులు సాయిరెడ్డి జితేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా నిర్వహించిన గ్రామ సభలు విజయవంతం చేయడానికి కృషి చేసిన అధికారులకు మాజీ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు.

అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం

- బైరాన్ పల్లి నుంచి సంగారెడ్డి వరకు అమరవీరుల జ్యోతి యాత్ర
- యాత్రను ప్రారంభించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పోరాడుతున్న ప్రజా ఉద్యమాల సారథి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభల సందర్భంగా 25న సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ బృందాకరత్, బీవీ రాఘవులు, తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని అమరవీరుల జ్యోతిని జాతీయ నాయకత్వానికి అందిస్తామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం బైరాన్ పల్లి గ్రామంలోని బురుజు వద్ద అమరవీరుల జ్యోతి యాత్ర ప్రారంభ సభ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ నాటి అమరవీరుల కలలను నిజం చేసే దానికోసం ఎత్తిన ఎర్రజెండా విడవకుండా ప్రజల పక్షంగా పోరాటాల నిర్మిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి కోసం ఈ మహాసభల్లో ఉద్యమాల రూపకల్పన చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రం మతోన్మాద విధానాలను అనుసరిస్తూ ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం బలమైన ప్రజా పోరాటా నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, తాడూరు రవీందర్, బండ కింద అరుణ్ కుమార్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మద్దూరు మండలం సిపిఎం కార్యదర్శి ఎండి షఫీ, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, నాయకులు పోలోజు శ్రీహరి, బోయిన మల్లేశం,ఇప్పకాయల శోభ తదితర నాయకులు పాల్గొన్నారు. అమరవీరుల జ్యోతి యాత్ర సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ నేతృత్వంలో బృందంలో ఆముదాల రంజిత్ రెడ్డి, కొండం సంజీవ్ కుమార్, కోనేరు ప్రవీణ్, తాడూరి భరత్, మంచాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన బైరాన్ పల్లి అమరుల జ్యోతిని బైరాన్ పల్లి నుండి గజ్వేల్ కి చేరుకున్న సందర్భంలో గజ్వేల్ పట్టణంలో ఘన స్వాగతం చెప్పడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంద బోయిన ఎల్లయ్య మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిర్మాణంలో భాగంగా రాష్ట్ర మహాసభలు సందర్భంగా శనివారం జరిగే భారీ బహిరంగసభలో సీపీఐ(ఎం) పొలిటి బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులతో నాలుగు రోజులపాటు సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాల ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు చివరి రోజున నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమరుల జ్యోతి యాత్రలో సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, రంజిత్ రెడ్డి, సంజీవులు, ప్రవీణ్, భరత్ ఉన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండ్ల స్వామి, మండల కార్యదర్శి రంగారెడ్డి, రాణి, పాల్గొన్నారు

గ్రామాలను కమ్మేసిన పొగమంచు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పలు గ్రామాలను శుక్రవారం తెల్లవారు జామున పొగ మంచు కమ్మేసింది. మండలంలోని చేబర్తి, అంగడికిష్టాపూర్, గణేష్ పల్లి, మర్కుక్, తదితర గ్రామాలు ఊటీని తలపించాయి. ఉదయం 7:30 గంటలు అయినప్పటికీ సూర్యోదయం కనిపించలేదు. వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు. ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు పొగ మంచుతో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. వృద్ధులు, పిల్లలు చలి తీవ్రతకు ఇంట్లో నుండి బయటకు రావడానికి జంకుతున్నారు.

కనువిందుగా దృశ్యం.. రెండు కళ్లు సరిపోవట్లే



నవతెలంగాణ-దౌల్తాబాద్

పచ్చని పొలాలు, పల్లెటూరి అందాలు సాధారణంగా చూపరులు ఎవరినైనా కట్టిపడేస్తాయి. అయితే సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో ఓ దృశ్యం మాత్రం అంతకుమించి కనువిందు చేసింది. వరి నాటు కూలీలు తమ పనిలో నిమగ్నమవగా పొలం పక్కనే ఓ రైలు వెళుతున్న దృశ్యం చూపరులను కట్టిపడేస్తుంది. వారి ఛాయ నారు మడిలో పడుతుండగా ఆ దృశ్యం చూడడానికి రెండు కళ్లు సరిపోవు అన్నట్లు ఆ ఫోటో ఉంది.

పదవులు శాశ్వతం కాదు..

- ప్రజాసేవే పరమావధి



నవతెలంగాణ-దుబ్బాక

పదవులు శాశ్వతం కాదని రాజకీయాలు మానవీయ కోణంలో ఉంటేనే.. నాయకులు ప్రజల మన్ననలు పొందుతారని కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి అన్నారు. ప్రజా సేవలోనే పరమావధి లభిస్తుందని ఆ భాగ్యం కల్పించిన 3 వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ మూడవ వార్డులో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో మంజూరైన రూ.10 లక్షల (ఎంపీ ల్యాడ్స్ నిధుల)తో సీసీ రోడ్డు,మురికి కాలువల నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ముఖ్య అతథిగా హాజరై కౌన్సిలర్ మల్లారెడ్డితో కలిసిశంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కి కౌన్సిలర్ మల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్,వర్క్ ఇన్ స్పెక్టర్ బీ.ప్రవీణ్ కుమార్,ఆర్పీలు, మాజీ సర్పంచ్ తిరుపతి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని లద్నూర్ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జీడిగంటి నర్సాయ్య, అధ్యక్షులుగా మల్లారపు అశోక్, ఉపాధ్యక్షులుగా మాచర్ల ఆశిష్, రామడుగు రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాకాల కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శిలు పాకాల అజయ్, పులి సుధాకర్, కోశాధికారి జీడికంటి రవిరాజు , ఎంతమంది కార్యవర్గ సభ్యులు 8 మంది కార్యవర్గ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

మరాఠీ కృష్ణమూర్తికి మాతృవియోగం



నవతెలంగాణ-జగదేవపూర్

సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు, జగదేవపూర్ మండల సీఐటీయూ నాయకులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మరాఠీ కృష్ణమూర్తి తల్లి మరాఠీ కిష్టమ్మ (85) శుక్రవారం అనారోగ్యంతో వారి స్వగ్రామం మునిగడపలో మృతి చెందినారు. వారిని సీఐటీయూ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య బండ్ల స్వామి, గజ్వేల్ మండల నాయకులు సందీటి రంగారెడ్డిలు కిష్టమ్మ మృతదేహానికి నివాళులర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రైతులు రైతు భరోసా దరఖాస్తు చేసుకోవాలి

- ఏడీఏ అనిల్ కుమార్



నవతెలంగాణ-మర్కుక్

కొత్తగా పట్టాదారు పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతు భరోసా దరఖాస్తు చేసుకోవాలని ములుగు డివిజన్ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ములుగు డివిజన్ పరిధిలోని మండలాల రైతులు జనవరి 1 వ,తేదీ 2025 నాటికి వచ్చిన రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డ్ ,పట్టాదార్ పాస్ బుక్ బ్యాంక్ అకౌంట్ జిరాక్సు కాఫీలు జత చేసి,వారి వారి రైతు వేదికలో ఆయా ఏఈవోలకు దరఖాస్తు చేసుకోవలసినదిగా ఆయన కోరారు. రైతు భరోసా గతంలో పడుతున్న రైతుల దరఖాస్తు చేసుకోవలసి అవసర లేదన్నారు

రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్.



నవతెలంగాణ-గజ్వేల్

రైతు భరోసా పథకంను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తేదీ 31-12-2024 వరకు కొత్తగా వచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల రైతులు ఇదివరకు పాస్ పుస్తకం వచ్చి రైతు భరోసా, రైతుబంధు పథకం కింద పెట్టుకొని రైతులందరూ కూడా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 11 వార్డుకు చెందిన పోతరాజు స్వరూపకు మంజూరైన రూ.32 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఐడీబీఐ బ్యాంకు సహకారంతో కొత్తూరు

- పాఠశాలకు రూ.1.50లక్షల పరికరాలు



నవతెలంగాణ-ములుగు

కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో భరం గణేష్ యాదవ్, జోగాని రవి ప్రోత్సాహం వల్ల ఐడీబీఐ బ్యాంకు మేడ్చల్ బ్రాంచ్ అధికారుల సహకారంతో పాఠశాలకు ఉపయోగపడే సుమారుగా రూ.1.50లక్షల విలువ గల వస్తువులు వాటర్ ప్యూరిఫైయర్,కంప్యూటర్ ప్రింటర్, మైక్ సెట్ శుక్రవారం పాఠశాలకు ఇవ్వడం జరిగింది.ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సింగన్నగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా అంటేనే ఉద్యమాలకు, పోరాటాలకు నిలయం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల:సిద్దిపేట జిల్లా అంటేనే ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లాలో ఉన్న బైరాన్‌పల్లి ప్రధాన భూమిక పోషించింద న్నారు. నైజాం, దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బైరాంపల్లిలో ఒకేరోజు 116 మంది అమరులైయ్యారని, అమరవీరుల పోరాట స్ఫూర్తితో సీపీఐ(ఎం) ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపో యేటటువంటి ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. బైరాన్ పల్లి అమరవీరుల పోరాట సంస్మరణ సభను ప్రతి సంవత్సరం పార్టీ భారీ బహిరంగ సభతోటి వారి పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని ఆకునూరు, మాసిరెడ్డి పల్లి, సిద్దిపేట ప్రాంతం లోని దుబ్బాక, గజ్వేల్‌లోని తెలం గాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల పాత్రను మరింత చరిత్రను ముందుకు తీసుకు వెళ్ళేవిదంగా పార్టీ పనిచేస్తుం దని అన్నారు. ప్రస్తుత



రాజకీయ పరిస్థితులో బీజేపీ ఒక ప్రమాదక రమైనటువంటి ధోరణి ఇవాళ దేశంలో ప్రవేశపె డుతున్న మతోన్మాదం, మనువాద సిద్ధాంతం తో చరిత్రను వెనుకకు నెట్టే ప్రయ త్నం చేస్తుందని, పోరాట రూపురే ఖలను, స్వతంత్ర పోరాటా న్ని, తెలం గాణ సాయుధ పోరా టాన్ని ఈ దేశాల కోసం ప్రాణాలు అర్పించిన అనేకమంది త్యాగ పురు షుల చరిత్రను తప్పుగా చూపెడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసే దిశగా దాని స్థానంలో మను వాద సిద్ధాంతాన్ని తీసుకొచ్చే విదంగా బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. సిద్దిపేట జిల్లాలో బీజేపీకి వ్యతిరేకంగా, బిజెపి చేస్తున్నటువంటి కుట్రలకు వ్యతిరేకంగా తమ పార్టీ పనిచేసిందని, భవిష్యత్తులో అదే విధంగా పని చేస్తామ న్నారు. గతంలో పరిపాలించినటువంటి బీఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో సిద్దిపేట జిల్లాను భ్రష్టు పట్టించిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను పక్కకు పెట్టి తన ఇష్టం వచ్చినట్లుగా పరిపాలిస్తున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ఆధారంగా పనిచేయకుండా ఇష్టా రీతిగా పనిచేస్తున్నారని, నిన్న మొన్న జరిగినటువంటి గ్రామసభలలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొందని అన్నారు.

అభివృద్ధికి అడ్డుపడే బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్

- మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి పద్ధతి మార్చుకోవాలి
- చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

అభివృద్ధికి అడ్డుపడే బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ అని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన గ్రామసభల విజయోత్సవాల సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, గ్రామ సభలను విజయవంతం చేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా రేషన్ కార్డులు 2200, దరఖాస్తు చేసుకోగా 478 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఆత్మీయ భరోసా కింద 694 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన గ్రామసభలు విజయవంతంగా జరుగుతుంటే కావాలనే బిఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలతో సభలను అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు, నర్సాయ పల్లి, గ్రామంలో జరిగిన గ్రామసభకు కాంగ్రెస్ డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, తన సొంత ఊరు కావడంతో గ్రామసభకు హాజరయ్యారని అది ఓర్వలేని మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, కావాలనే గ్రామ సభలో అతను తన కార్యకర్తలతో గొడవలు సృష్టించి భౌతిక దాడులకు పాల్పడ్డాడని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని కృష్ణారెడ్డి, ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే తనను గ్రామస్థాయిలో బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి లు ఊట్ల శ్రీధర్ రెడ్డి, గద్దల మహేందర్, కార్యదర్శి తోడంగల్ భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, పీఏసీ ఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ రామ్ రెడ్డి, నాయకులు దాసరి పద్మా రెడ్డి, తాజ్ మహమ్మద్,గుండెగోని మల్లేశం, బోయిని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

అర్హులందరికీ సం క్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు , గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూం కుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామసభలో ఆయన హజరై మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాలను పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామన్నారు . రేషన్ కార్డు లేని పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందిస్తున్నామన్నారు. భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రూ.12 వేలు అందిస్తున్నట్టు తెలిపారు . పాఠశాల గ్రామస్థాయిలో జాబితాలను ప్రదర్శించి, పేదలకు పథకాలు అందిస్తామని,అభివృద్ధిలో రాజకీయాలు ఉండే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశోక్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతి ,సీనియర్ నాయకులు పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ,జిల్లా ఉపాధ్యాయులు మల్లేషం గౌడ్, తదితరులున్నారు. మండలంలోని బావానందపూర్ ,గంగాపూర్ యూసఫ్-ఖాన్ పల్లి ,పాతూరు గ్రామాలలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆరిఫా, ఎంపీడీవో ఆశోక్, ఆర్ఐలు యాదగిరి,పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

ప్రజల సహకారం మరువలేనిది



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు ప్రజల సహకారం మర ువలేనిదని కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలో శుక్రవారం మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు. రూ.కోట్లతో 16 వార్డులో సీసీ రోడ్లను, మురికి కాలువలను నిర్మించినట్లు వివరించారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం పేదలు అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారని వారందరి ప్రభుత్వం గుర్తించి మంజూరు చేయాలన్నారు. అధికారులు దరఖాస్తులు తీసుకొని అమలు చేయకపోతే ప్రజల నుండి సానుకూలత ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి,మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ, రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయవద్దని మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు కోరారు. శుక్రవారం ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశం బాగున్నప్పటికీ ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని ప్రజలు ఎంతో నమ్మకాన్ని పెట్టుకొని గ్రామ సభలకు వచ్చారని ఆమె అన్నారు. వార్డులో ఇల్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని స్థలాలు ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలన్నారు. తమ కుటుంబం నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉందని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించామని భవిష్యత్తులో అందిస్తామని ఆమె అన్నారు.



ప్రజల సహకారంతో వార్డు అభివృద్ధి.

నవ తెలంగాణ-గజ్వేల్

ప్రజల సహకా రంతో గత ఐదు ఏండ్లు గా 17 వార్డును అభి. వృద్ధి చేసినట్లు కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజా పాలనలో భాగం గా ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ వార్డు పరిధిలోని ముట్రాజ్ పల్లి, ఆఫీసర్స్ కాలనీ, శివాలయం టెంపుల్ తదితర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో దరఖాస్తులను పెట్టుకున్న వారికి ఇప్పుడు పెట్టుకున్న వారికి ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. రైతు భరోసాను అమలు చేసి రైతు సంక్షేమానికి కృషి చేయాలన్నారు. వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువ నిర్మాణం కొంతవరకు పూర్తయినప్పటికీ మరికొంత ఉన్నదని దాని పూర్తి చేసినందుకు రానున్న కాలంలో తన వంతు సహకారం అందిస్తానన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజలు విజ్ఞప్తులను ప్రభుత్వం సకాలంలో పరిష్కారానికి కృషి చేయాలన్నారు.



గ్రామ సభలతో సత్ఫలితాలు

- కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు

నవతెలంగాణ-గజ్వేల్



21న ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభల ద్వారా సత్ఫలితాలు రానున్నట్టు కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో నాలుగు రోజులపాటు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల ద్వారా ప్రజలు అనేక సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధులకు వివరించి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. 20 వార్డులో ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో జవాబుదారీగా నిలబడుతుందన్నారు. అదేవిధంగా రైతు భరోసా పథకం అమలు కృషి జరుగుతుందని చెప్పారు.

మైసంపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు.అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా ప్రజా పాలనలో అందరికీ సకాలంలో అందిస్తామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప, ఆర్ఐ జయ సూర్య, స్పెషలాఫీసర్‌జక్కుల రాజు, పంచాయతీ కార్యదర్శి సుద్దాల శ్రీకాంత్, ముత్యాల యాదగిరి, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్, ఇందిరమ్మ కమిటీ ముత్యాల బాలమణి, పాల్గొన్నారు.

దుబ్బ తండా రెడ్యానాయక్ తండాలో గ్రామసభల నిర్వహణ

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలం లోని దుబ్బతండా, రెడ్డినా యక్ తండాలల్లో గ్రామ సభలను శుక్రవారం నిర్వ హించారు. ఈ గ్రామ సభలకు తహసిల్దార్ మధుసూదన్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆహార భద్రత, రైతు ఆత్మీయ భరోసా, పథకాల లబ్ధిదారుల లిస్టును పంచాయతీ కార్యదర్శులు అనిత, మాధవి,లు చదివి వినిపించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మధుసూదన్, మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామసభలో లిస్టులో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా మారిన గ్రామసభలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అంక్షాపూర్, మైసంపల్లి, రాంపూర్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు రసాభాసగా మారాయి. ప్రజాపాలన కార్యక్రమంలో పథకాల కోసం అర్జీ పెట్టుకున్నప్పటికీ అధికారులు మళ్ళీ దరఖాస్తులను ఇవ్వమని చెప్పడంపై ప్రజలు గ్రామ సభలో ఆందోళనకు దిగారు. అధికారుల తప్పుడు నివేదికతోనే రుణమాఫీ పొందలేక పోయానని అంక్షాపూర్ గ్రామ రైతు బూసిరెడ్డి రఘుపతి రెడ్డి ప్రజాపాలన గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి గీత ను నిలదీశారు. ఆయా గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో అధికారులు జాబితా చదివి వినిపించగా తాము అర్హులైన అయినప్పటికీ జాబితాలో పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. కాగా జాబితాలో పేర్లు రాని వారి దగ్గర నుండి మళ్ళీ దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.

15

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా..

నవతెలంగాణ-సిద్దిపేట

(ఆట వెలది పద్యాలు)

1) బతికినన్నినాళ్ళు బాధ్యతై మరువక
ఓటు వేయవలెను ఓర్పు కలిగి
ప్రజలు మెచ్చినట్టు ప్రభుత యేర్పాటుకై
మరువకూడ దెపుడు మాన్యులార

2) పద్దెనిమిది యేండ్ల ప్రాయంబు మొదలైన
నిండు నూరు యేండ్లు నిండుగైన
ఓటు వేసినంత వొళ్ళంత పులకింత
మనిషి జన్మలోన మాన్యులార

3) ప్రజలు ఒకటిగను ప్రజాస్వామ్య దేశాన
చాటు ఓటునందు సమరముండు
గెలుపు ఓటమందు పలుమార్లు చర్చలు
మంచి విజయమొందు మాన్యులార

4) మధ్య మాంసమనుచు మచ్చిక చేయుచు
ధనము పంచినంత ధర్మమవదు
కులమతముల పేర కుట్రలు పన్నినా
మంచి గెలుచునోయి మాన్యులార

5) పెద్ద, యువతలంత బుద్ధిగా ఓటేసి
నీతి పరులవైపు నిలువవలెను
భారతాంబ ఒడిన బంగారు ఇంకుతో
మంచి తీర్పు కనుము మాన్యులార

ఉండ్రాళ్ళ రాజేశం, సిద్దిపేట.



నవతెలంగాణ 17
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 25 జనవరి 2025 | www.navatelangana.com

ఐనాపూర్‌లో సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

ఐనాపూర్ గ్రామంలో, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వీధిలైట్ల, సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు తేలు ఇస్తారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన గేటు ముందు నెల రోజుల నుంచి వాటర్ లీకేజీ అవుతున్న పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదన్నారు. డ్రైనేజీ నుండి తీసిన చెత్త రోడ్డుమీద వేశారని దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారిపోయాయి అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించాల్సిన పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. గ్రామాన్ని పట్టించుకోవాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన మీరెవరు నన్ను అడగడానికి మి ఇష్టం ఉన్న చోట చెప్పుకోండి అంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసు కొని ఐనాపూర్ గ్రామా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామస్తులను ఏకం చేసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శులు కానుగుల రాజు, సున్నం యాదగిరి, కర్రోళ్ల రాకేష్ ,అజయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విదంగా చూడాలి

-గ్రామసభలను అడ్డుకోవడం బీఆర్ఎస్ నేతలకు తగదు
-సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు దయానంద్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

గ్రామాల అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సీపీఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు బట్టు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన జగదేవపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు బాగానే ఉన్నాయని చెప్పారు. కానీ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకంలో పది గుంటల వరకు ఉన్న లబ్ధిదారులకు కూడా అందించాలని తెలిపారు.పది ఏళ్లలో ఎక్కడ కూడా గ్రామాల్లో పథకాలపై గ్రామసభలు నిర్వహించలేదని ప్రస్తుతం ప్రభుత్వం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తే బిఆర్ఎస్ నేతలు గ్రామ సభలను అడ్డుకోవడం విడ్డూరకరమన్నారు. గ్రామంలో గ్రామ సభ ద్వారా చర్చలు పెడితేనే పథకాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులు గుర్తించడం జరుగుతుందన్నారు.

చేతిపంపుకు మరమ్మతులు



నవతెలంగాణ వార్తకు స్పందన
నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-2లో చేతిపంపు పాడైపోవడంతో చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని "చేతిపంపును సరిచేయండి" అనే నవతెలంగాణ వార్తకు అధికారులు స్పందించి బాగుచేశారు. పదిరోజులుగా బిందెలతో నీటిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి ఇబ్బంది పడుతున్న పరిస్థితిపై కథనంతో వాటర్ పంపు మెకానిక్ శ్రీనివాస్ చారి, అధికారులు స్పందించారు. నీటి వసతి సమస్య తీరడంతో చిన్నారులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

హామీ ఇస్తేనే కిందకు దిగుతా..



-సెల్ టవర్ ఎక్కిన యువకుడు

నవతెలంగాణ-దుబ్బాక

ఇల్లు కట్టుకోవడానికి తనకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని, అలా హామీ ఇస్తేనే కిందకు దిగుతానని, లేకపోతే దిగనంటూ భీష్మించుకుని కూర్చున్నాడు దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 11 వార్డుకు చెందిన మామిడాల రాజు అనే యువకుడు. గురువారం లచ్చపేటలో జరిగిన వార్డు సభలో అర్హుల జాబితాలో తన పేరు రాకపోవడం పట్ల మనస్థాపం చెందానన్నాడు. శుక్రవారం దుబ్బాకలోని ఓ సెల్ ఫోన్ టవర్ ఎక్కాడు. విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్,దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు ఆ యువకున్ని సముదాయించి కిందకు దించే ప్రయత్నం చేశారు.మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించగా కిందకు దిగాడు.

అంగన్వాడీలో దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటకుంట తాండ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ జయమ్మ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల పటిష్టం కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్, బీఆర్ఎస్ నాయకులు నరసింహ నాయక్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి జూనియర్ అసిస్టెంట్ మల్లేశం, తదితరులు, పాల్గొన్నారు.

అర్హులందరికి ఆత్మీయభరోసా అందించాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకోవాలని రూరల్ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రయాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంశంపై విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రయాదయ్య మాట్లాడుతూ గ్రామంలో చాలా మంది నిరుపేదలు ఉపాధి హామీ పని చేసినప్పటికి కొంతమందిని మాత్రమే ఎంపిక చేయడం సరికాదన్నారు. ఎలాంటి పార్టీ బేదాలు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆత్మీయభరోసా పథకం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ యాదయ్య, ఐలారెడ్డి, శేఖర్, ఐలారెడ్డి, షాదుల్, రాజు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు ప్రజలకు సూచించారు. పట్టణ 33 ,34, 35, 37, 41 వార్డులో చేపట్టిన వార్డు సభ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు తస్లీమా బేగం-మొయిజ్, గుడాల సంధ్య-శ్రీకాంత్, భూపంల్లి శ్రీలత-శ్రీహరి, సాయన్న గారి సుందర్, సాకి బాల్ లక్ష్మీ-ఆనంద్ తో కలిసి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కో-అప్షన్ సభ్యులు సయ్యద్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ -నంగునూరు

ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నంగునూరు తహసీల్దార్ జి. సరిత పేర్కొన్నారు. నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్ నుంచి వివేకానంద విగ్రహం వరకు విద్యార్థుల చేత ర్యాలీగా వెళ్లుతారన్నారు. వివేకానంద విగ్రహం చౌరస్తా లో మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా శిశు దినోత్సవం సందర్భంగా ర్యాలీ



నవతెలంగాణ-సిద్ధిపేట

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, క్రాంతి హై స్కూల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ క్రాంతి హై స్కూల్ నుండి బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వరకు కొనసాగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, చైర్మన్ అర్పిత రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు కావాలనే రాజకీయాలు



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ నాయకులు కావాలనే రాజకీయ దురుద్దేశంతో లేనిపోని ఆరోపణలు చేసుకుంటూ ప్రజాపాలన గ్రామ సభల్లో ఆందోళన చేస్తున్నారే తప్ప ఎక్కడ కూడా ప్రజలు ఆందోళనలు చేయడం లేదని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. నంగునూరు మండలం అంక్షా పూర్ గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రజాపాలన గ్రామ సభల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తు వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతుంటే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్ రెడ్డి, శ్రీనివాస్, కిషన్, నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన కలకుంట్ల (వడ్డెర) చిన్న మల్లయ్య (70) అనారోగ్యానికి గురై శుక్రవారం తెల్లవారుజామున మరణించాడు. విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డికి తెలుపగా వెంటనే ఫోన్ లో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావుకు సమాచారం ఇచ్చారు. స్పందించిన హరీశ్ రావు నిరుపేద కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం ఇవ్వాలని సూచించడంతో చిన్న మల్లయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూసి రెడ్డి నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం ఇంటికొక్కరిగా తరలిరండి

- ఈ నెల 30న జరిగే జేఏసీ మహాధర్నాను విజయవంతం చేయండి
- జేఏసీ చైర్మెన్ వకుళా భరణం నర్సయ్య పంతులు
- ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన అఖిల పక్ష నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకోసం ఇంటికొక్కరు తరలి రావాలని రెవిన్యూ డివిజన్ జేఏసీ చైర్మెన్ వకుళా భరణం నర్సయ్య పంతులు పిలుపునిచ్చారు. రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల 30 మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ఈడెన్ గార్డెన్ లో అఖిలపక్ష నాయకులతో కలిసి జేఏసీ చైర్మెన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ అనేది ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్ష అని, అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ అంశంపై కాలయాపన చేయకుండా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం డివిజన్‌ను ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమంలో భాగంగా, ఈనెల 30న చేర్యాల అంబేద్కర్ విగ్రహం ఎదుట సుమారు 2000 మందితో మహా ధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర నాయకులు పొగాకు జయ రామచందర్ తోపాటు అన్ని పార్టీల ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు.కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, సుంకరి మల్లేశం మేడిశెట్టి శ్రీధర్, కరుణాకర్, చంటి, అనంతుల మల్లేశం, నాగేశ్వర్,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, సీపీఐ(ఎం) నాయకులు కొంగర వెంకట మావో, సత్తిరెడ్డి బండ కింద అరుణ్, నాగరాజు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం





నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట జిల్లాలో భౌతిక, రసాయన, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు, జిల్లా వైద్య సిబ్బందికి పాఠశాల ఆరోగ్యం, శ్రేయస్సు అనె అంశం పై జనవరి 23 అండ్ 24వరకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విపంచి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్నిపురస్కరించుకొని ఆరోగ్య శాఖ, జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ శ్రీకల, ఉపాధ్యాయురాలు పద్మని సన్మానించారు. ఆడపిల్లలు గల తల్లిదండ్రులను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా డి ఐ ఓ శ్రీకల మాట్లాడుతూ ఆడపిల్ల దేశానికి గర్వకారణమని, ఆడపిల్లలనే వివక్ష ఉండకూడదని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల మధ్య వ్యత్యాసాలు చూపించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు ములుగు బాలరాజు, మొహమ్మద్ సాదత్ అలీ, జిల్లా బాధ్యులు ప్రవీణ్ కుమార్, దేవయ్య, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం ఆడపిల్లను చదవనిద్దామని ఆడపిల్లలు దేశానికే గర్వకారణమని గజ్వేల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సరిత అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షిస్తూ వారి భవిష్యత్తుపై ప్రణాళికలు వేస్తూ బాల్య వివాహాలను విద్యార్థులకు బాలల హక్కులు, బాలల పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలకు ఆరోగ్యపరంగా ఎంతో నష్టం జరుగుతుందన్నారు. నేడు సమాజంలో అక్కడక్కడ ఆడపిల్లలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నుండి ఎలా రక్షణ పొందాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా,ఉపాధ్యాయులు రజిని, అంగన్వాడి టీచర్లు యాదమ్మ, రేణుక, లావణ్య పాల్గొన్నారు.

మూడో వార్డులో సీసీ పనుల నిర్మాణానికి శంకుస్థాపన

- శంకుస్థాపన చేసిన వాటి కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్.



నవతెలంగాణ- గజ్వేల్ రూరల్

ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు శంకుస్థాపన చేశామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. శుక్రవారం వార్డు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నేతి చిన్నరాజ మౌళి, వైస్ చైర్మన్ జకీయోద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 20 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఎన్నికల సమయంలో మంజూరైన నిధులు పెండింగ్లో ఉండడం వల్ల నిర్మాణానికి సంవత్సరం ఆలస్యమైందన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు గట్టు కొమురయ్య ఇంటి నుండి పూదరి నర్సింలు ఇంటి వరకు, అంతేకాకుండా చెంద లక్ష్మయ్య షాపు నుండి కోదండరాంపల్లి స్కూల్ వరకు మంజూర అయ్యిందన్నారు. రూ. 20 లక్షల నిధులు మున్సిపల్ నుండి మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు సీనియర్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్‌లో ఇరుక్కుపోయి చేతికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-నంగునూరు

గడ్డి కట్టర్ మిషన్‌లో చేయి ఇరుక్కొని నాలుగు వేళ్ళు రెండు ఇంచుల వరకు కట్ అయిన సంఘటన నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో చోటు చేసుకుంది. 108 సిబ్బంది ఈఎంటి రమేష్, పైలట్ ప్రభాకర్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన దేగల నర్సింలు అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద ఆవులకు మేత కోసం గడ్డి కట్టర్ మిషన్‌లో గడ్డిని వేస్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అతని ఎడమ చేతి నాలుగు వేళ్ళు రెండు ఇంచుల వరకు కట్ అయిపోయాయి. ప్రమాద విషయాన్ని కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేయడంతో ఈఎంటి రమేష్, పైలట్ ప్రభాకర్‌లు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించి, స్థానిక సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పీఆర్సీని అమలు చేయాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మిరుదొడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కొండాపూర్, అందే, అల్వాల, చెప్యాల, మల్లుపల్లి, కాసులాబాద్, తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మిరుదొడ్డి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి వాల్ క్యాలండర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుండి రావాల్సిన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగులో ఉన్న మెడికల్, జిపిఎఫ్, లోన్స్ పార్ట్ ఫైనల్స్ బకాయిలు ఉపాధ్యాయుల కు రావలసిన కోట్లాది రూపాయలని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రమ్, విజయ్ కుమార్ , బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు వెంకట రామలింగం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

- మాజీ ఎంపీటీసీ హరీష్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పాఠశాల దశలో విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు కీలకమని అందుకు అనుగుణంగా సన్నద్ధం కావాలని మాజీ ఎంపీటీసీ ఆకుల హరిశ్ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వంత డబ్బులతో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం మెటీరియల్ పంపిణి చేస్తున్నాని బాగా చదివి తల్లి తండ్రులకు, పాటశాల కు గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు అందజేత

గుర్రాలగొంది గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టే నరసింహారెడ్డి మనుమరాలు వేద పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రూ.70 వేల విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణి చేసారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానని నరసింహారెడ్డి తెలిపారు. అనంతరం పాటశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఆధ్వర్యంలో దాతలకు సన్మానము చెసారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా?

- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు
- టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి



నవతెలంగాణ-గజ్వేల్ : పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమని, రేషన్ కార్డులపై బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులు అందరికి వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, సంక్షేమ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎవరు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధి

- మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గత ఐదు ఏండ్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి శరవేగంగా చేపట్టినట్లు మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం గ్రామ సభలో భాగంగా ఆయన ప్రాతినిధ్యం ఇస్తున్న 18వ వార్డులో గ్రామసభను నిర్వహించి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కృషితో మునిసిపల్ అభివృద్ధి 5 ఏండ్లుగా కొనసాగిందన్నారు. 18 వ వార్డులో ప్రజల విజ్ఞప్తులను తక్షణమే పరిష్కరించాలని కమిషనర్ గోల్కొండల నరసయ్యకు సూచించారు. తనకు కౌన్సిలర్గా అవకాశం ఇచ్చి చైర్మెన్ కు వార్డు ప్రజలు ఎంతో సహకరించినట్లు ఆయన అన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటు నుండి సేవలందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫెరిడేషన్ నాయకులు నేతి చిన్న సంతోష గుప్తా, వార్డు పెద్దలు మల్లేశం గౌడ్, అమరేంద్రరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్దిపేటలో జరిగే సభను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, తొగుట మండల ఇన్చార్జ్ కొలిమి మల్లేశం



నవతెలంగాణ-తొగుట

నేడు సిద్దిపేటలో జరిగే సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, తొగుట మండల ఇన్చార్జ్ కొలిమి మల్లేశం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు - లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నేడు మెదక్ - సిద్దిపేట జిల్లాల సన్నాహాక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సన్నాహాక సభను పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాకాని యాదగిరి మాదిగ, కాసర్ల నర్సింలు, కాసర్లరాజన్న, కాసర్ల రాజు, శివరామణి నరసయ్యయ, యాసరేని రాజ్కు, తదితరులు పాల్గొన్నారు.



నియమాలు పాటించి.. ప్రమాదాలను నివారిద్దాం

నవతెలంగాణ-కొండపాక

ప్రతి ఒక్కరూ రోడ్డు నియమనిబంధనలు పాటించి ప్రమాదాల నివారించాలని సిద్దిపేట జిల్లా ఎంవీఐ శంకర్ నారాయణ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ శివారులో రాజీవ్ రహదారిపై హెచ్ కె ఆర్ టోల్ ప్లాజా వద్ద శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ముందు హెల్మెట్ సీట్ బెల్టు తప్పకుండా ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, సీటు బెల్టు వాడకం ,హెల్మెట్ వాడకం అతివేగం,రాంగ్ సైడ్ డ్రైవింగ్ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు.త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహనం కు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డీటీఓ కొండలరావు, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, టోల్ ప్లాజా మేనేజర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-ఇందులో భాగంగాదుద్దెడ టోల్ ప్లాజా లో కొండపాక పీహెచ్ సి వైద్యులు డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాజా సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదం..

- తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు.

నవతెలంగాణ-తొగుట

రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు జరుగుతాయని తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు అన్నారు. శుక్రవారం తొగుట గ్రామపంచాయతీ వద్ద ఆటో డ్రైవర్లకు, యువకులకు, గ్రామ ప్రజలకు వాహనదారు లకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపవద్దన్నారు. కారులో ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్ తప్పనిసరి వాడలన్నారు. అతివేగంగా ప్రయాణం చేయడం ప్రమాదకరం అన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్క రు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సచించారు.

వాహనదారులు రోడ్డు నియమాలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు

- రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి.

నవతెలంగాణ-రాయపోల్

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి, బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి, దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రామారం, బేగంపేట, దౌల్తాబాద్ మండలం షేర్ పల్లి గ్రామాల్లో రోడ్డు భద్రత వారోత్సవాల పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి. ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రలు కలిగివుండాలని, వాహనానికి సంబంధించిన సర్టిఫికెట్లు లేకుండా ఎవరైనా వాహనం నడిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



విశాల మా జెండా

జండా ఒకటైన కోరు అండలు ఎన్నో
రంగులు మూడైనా కను కలలు ఎన్నెన్నో
అందరినీ సమ భావన చూసే మా జెండా
అందుకో ప్రణామాలు విందు చేయు
జీవనాలు

1. ఆకలికేకల అరుపులు వింటావు
భీకర చూపుల దైన్యము గంటావు
నూట నలభై కోట్ల గుండె చప్పుడు నీవమ్మా
శత్రువులు చప్పుడు విని
మతితప్పిపోవునమ్మా

2. పచ్చని రంగు కడుపు నింపు చిహ్నం
తెలుపు నిర్మల భాష్యానికి ఆహ్వానం
కాషాయం తప్పుల క్షమించు ఔదార్యం
ముువ్వన్నెలు కలిసినప్పుడు మహోగ్రా
రౌద్రం

3. ఒక అంగుళమైన సరిహద్దు దాటదు
ఒక నిమిషమైనా అలసత్వము ఉండదు
అలీన విధానమే నీ పయనం ఆశ్రితులకు
నీడనిచ్చు నీ హృదయం

4. కూడు గూడు గుడ్డ నీ సూత్రీకరణ
చెమటోడ్చి బ్రతకడమే నీ ఆత్మీకరణ
విజ్ఞాన రంగములు ఎంత ముందు ఉరికిన
మానవ బంధాలే నీ ప్రగతికి సోపానం

5. పారే గంగానదిన ఆ లింగనమవుతావు
థారు ఎడారిన కన్నీరు కార్చుతావు
మంచి చెడును నీవు కడుపున దాచుకొని
కాశ్మీరం కన్యాకుమారి ఆలాపన చేస్తావు

నవతెలంగాణ-గజ్వేల్ రచన: తాటి కిషన్
గజ్వేల్ మండల్

నేను నా దేశం

నా ఓటు ఎంతో పవిత్రమైనది!!
పవిత్ర భారతదేశం మనది
గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది
ప్రజాస్వామ్య దేశానికి ఓటు వజ్రాయుధం
అని గుర్తించాలి
భారత రాజ్యాంగం కల్పించిన
ఓటు హక్కు మన జన్మ హక్కు
ఐదు సంవత్సరాలకు ఒకసారి మనం వేసే
పవిత్రమైన ఓటు!!
" డబ్బుకు క్వాటర్‌కు ఆశపడకు.. అభివృద్ధి
కోసం పాటు వాడే వాడిని ఎంచుకో! !
మాయమాటలు నమ్మబోకు
నీ మంచితనం వదలబోకు
చెప్పుడు మాటలు చెడ్డవి అనుకో
నీ ఆత్మ విశ్వాసంతో ముందుకు నడుచుకో! !
ఇది అవకాశవాదుల లోకం
జాగ్రత్త ఓటర్ అన్న
రాజకీయ నాయకులు డబ్బులు పంచుతుంటే
పట్టాలు పట్టుకున్న ప్రబుద్ధులు పైసలకు
అమ్ముడుపోతే
ప్రజాస్వామ్య దేశం మనగడ ప్రశ్నార్థకం
కాదా!!
నీతికి నిజాయితీకి చెదలు పట్టవా?
ఏమి తెలియని వారు విజేతలు అయితే?
అన్ని తెలిసినవారు సమాధి కారా?
ధర్మం నిప్పులాంటిది ఆ ధర్మం ఓటమి
చెందితే అధర్మం రాజ్యమేలదా!!
పట్టపగలు ధరలపై చుక్కలు చూపించి పన్ను
మీద పన్ను వేసి పిప్పి పిప్పి చేస్తారు
రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు
కల్పించారు కానీ
ఇది ప్రజాస్వామ్య దేశానికి చెందింది
'ఓ అన్న ఓ అమ్మ ఓ అక్క
ఓటు కోసం కాళ్ళు మొక్కుతారు
కానుకలు ఆశ చూపిస్తారు
నీవు ఆశకు లొంగిపోతే వాళ్ళ నమ్ముకుంటే?
అదే గెలిచిన తర్వాత అవసరం తీరిన తర్వాత
నువ్వెంత అంటారు
ఇది మానవ నైజం
నీవు రాజకీయ నాయకుల జపం చేసినన్ని
రోజులు నీవు మంచి వాడివే వాళ్ళ దృష్టిలో
ఎప్పుడైతే నిజాయితీగా తప్పులు ఎదు
రిస్తుంటావో అప్పుడే నిజమైన శత్రువు నీవు! !
మనిషి ఒక ధర్మం
ఓటు వజ్రాయుధం
ప్రజాస్వామ్య దేశానికి ఓటు పునాది

నవతెలంగాణ-సిద్దిపేట
కొమురవెల్లి నరసింహులు,
తెలుగు బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత, సిద్దిపేట.

ప్రజాపాలనకు సీఎం రేవంత్ రెడ్డి కృషి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజా పాలనకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని లక్ష్యంతో గ్రామ సభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే చూసి ఓర్వలేక బీ ఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని సర్దార్ ఖాన్ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వహీద్, సమీర్, నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, గడిపల్లి శ్రీను, బోస్, జాకీర్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా, బాల కార్మికులను నివారించాలి



నవతెలంగాణ-రాయపోల్

మానవ అక్రమ రవాణా బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించి బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో మానవ అక్రమ రవాణా, బాల కార్మిక నిర్మూలన, బడి బయట పిల్లల సర్వే నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను బడికి పంపకుండా పనులకు తీసుకువెళ్లినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తల్లిదండ్రులకు అవగాహనలేక పిల్లలను ప్రోత్సహించలేకపోతున్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రభుత్వం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తుందని, చదువుకోవడం, స్వేచ్ఛగా జీవించడం పిల్లల హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్, రెవెన్యూ అధికారి భాను ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హులకు అన్యాయం

-ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టర్లకు, భూస్వాములకు రేషన్ కార్డులు
-తప్పుడు సర్వే చేసి నివేదిక తయారు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
-బద్దిపడగ గ్రామస్తుల ఆవేదన

నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల పేదలకు అందకుండా పోతుందని, భూస్వాములకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన లాలు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరు మండలం బద్దిపడగలో విలేకరులతో మాట్లాడుతూ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేసినప్పటికీ, గ్రామానికి వచ్చిన అధికారులు తయారుచేసిన జాబితాలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని ఆరోపించారు. గ్రామంలోని ప్రజలు ఏనాడో ఊరు విడిచి బ్రతుకుతెరువు కోసం మహారాష్ట్ర తదితర ప్రాంతాల వెళ్లిన వారికి కూడా ఇక్కడ రేషన్ కార్డులు అందించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బడా భూస్వాములకు ఇస్తున్న రేషన్ కార్డులను తొలగించే నిరుపేదలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-రాయపోల్



హనుమకొండ జిల్లా హసన్ పర్తిలో శనివారం జరిగే 75 ఏళ్ల భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దామని డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 వ భారత రాజ్యాంగ ఉత్సవాల్లో భాగంగా దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో 2024 నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నుంచి 2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాని నిర్వహించామన్నారు. ప్రచారోద్యమాన్ని అనేక పట్టణాలు నగరాలలో చేపట్టామన్నారు. జిల్లాస్థాయిలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులు నిర్వహించామన్నారు. అనేక గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సమస్యలపై కోసం పోరావడమన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులు వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కివెంకటయ్య, డిబిఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, వరంగల్ ఎమ్మెల్యేలు, మేధావులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు లింగం, కొంగరి శ్రీనివాస్, భాను ప్రసాద్, యాదగిరి, నరేష్, కనకయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిష్కారానికి అఖిలపక్షం ఏర్పాటు

నవతెలంగాణ-గజ్వేల్



డబల్ బెడ్రూమ్ లబ్దిదారుల సమస్యను వెంటనే పరిష్కరించాలి. అవసరవ ుయితే కలెక్టర్ ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారాన్ని సూచించాలని బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు నేతి సంతోష్ గుప్త అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18వ వార్డ్ లో శుక్రవారం ప్రజాపాలన వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన వార్డు సభ ప్రచార ఆర్భాటాలకు కాకుండా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పనిచేయాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ అర్హులు వారికి ఇండ్లు రావాలని ఎదురు చూస్తున్నారని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వాలని కోరారు. అలాగే నిరుపేదల తరపున ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు.



విద్యార్థులకు టై బెల్టులు అందజేత

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీ. శే చేర్యాల లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు చేర్యాల రమాదేవి-రాజు స్కూల్ పిల్లలకు టై, బెల్టు లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు టై, బెల్టు అందించడం అభినంద నీయమని భవిష్యత్ లో ఇట్లాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏల లత కృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యా కమిటీ మాజీ చైర్మెన్ పుట్ట వెంకట్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు విజయవంతం

నవతెలంగాణ-గజ్వేల్



ఈనెల 21 న ప్రారంభమైన ప్రజా పాలన గ్రామసభలు విజయవంతమైనట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. శుక్రవారం చివరి రోజు 1512 దరఖాస్తులు స్వీకరిం చగా 5397 వాటికి సంబంధించిన సమాచారాన్ని వివరించామన్నారు. మున్సిపల్ పరిధిలోని 16,17,18,19,20 వార్డుల్లో గ్రామసభలు నిర్వహిం చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, లక్ష్మీ కిషన్ రెడ్డి, గుంటూరు శిరీష రాజు, గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

-నేడు మున్సిపల్ పాలకవర్గానికి వీడ్కోలు ప్రత్యేక సమావేశం.

ప్రస్తుతం మున్సిపల్ పాలకవర్గానికి ఈనెల 26 తో పదవి కాలం ముగుస్తుండడంతో మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గానికి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ పాలకవర్గం సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

నవతెలంగాణ-గజ్వేల్

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మిర్జా జమీర్ బేగ్ అన్నారు. శుక్రవారం అయిన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నాయకత్వంలో మైనార్టీ సంక్షేమానికి కృషి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీలకు అన్యాయం జరిగిందన్నారు.

అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్ధిపేట

అర్హులు ఎవరైనా ఉంటే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని, రానివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీలత శ్రీహరి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ సభలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవే రుగు మంజుల రాజనర్సులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకా లను వివరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు విజయవంతం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలో గత నాలుగు రోజులుగా అధికారులు నిర్వహిస్తున్నటువంటి గ్రామసభలు శుక్రవారం సాయంత్రానికి ముగిసాయి. మొత్తం మండలంలోని 37 గ్రామపంచాయతీలో విజయవంతంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గ్రామసభలు విజయవంతంగా ముగిసాయని అన్నారు. గత పది ఏండ్లుగా బీఆర్ఎస్ పాలనలో గ్రామసభ పెట్టిన దాఖలాలు అయితే లేవని, కొంత మంది వ్యక్తులు కావాలని గ్రామసభల్లో గొడవలు క్రియేట్ చేస్తున్నారని అన్నా రు. అలాంటి వారిని ప్రజలు పట్టించుకోకుండా వారికి కావలసిన పథకాల గురించి అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల్లో నుంచి వచ్చిందని తెలియజేశారు. ఈ పథకాల్లో ఎలాంటి అవకతవకలు ఉండవని పేదలైన ప్రతి ఒక్కరికి అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం



నవతెలంగాణ-దుబ్బాక

జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరా భ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హైమావతి, వివో రేణుక, పలువురు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు సన్మానం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని కొండాపూర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, దూల్మిట్ట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోల సాయిలులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అక్బర్ పేట-భూంపల్లి మండల ఎంఈఓ అంజా గౌడ్ అన్నారు. అక్బర్ పేట-భూంపల్లి మండలం జంగాపల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు అల్పాహారంకు గ్రామస్తులు కంచం పరమాత్మ ,హరిప్రసాద్, పదో తరగతి విద్యార్థులకు అల్పాహారాన్నికి విరాళాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, రవి, సౌందర్య, చంద్రం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.